# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 9 ఫిబ్రవరి 2024 : పేజీలు 12


## సీఎం జగన్ రెడ్డి కాదు.. జలగరెడ్డి

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** జలగ మనుషుల రక్తం పీల్చినట్లు జగన్ ప్రభుత్వం ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచి ప్రజల రక్తం త్రాగుతోందని..అందువల్ల జగన్ రెడ్డి తన పేరును జలగరెడ్డి, బాదుడు రెడ్డిగా మార్చుకుంటే సమంజసంగా ఉంటుందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. పన్నులమోత, ధరలవాత అన్న చందంగా జగన్ పాలన తయారైందని ఆయన మండి పడ్డారు. జగన్ సిఎం అయ్యాక గడిచిన 56 నెలల కాలంలో దాదాపు రూ.1.40 లక్ష కోట్లు అదనపు భారం ప్రజలపై పడిందన్నారు. మద్యం ద్వారారూ.16వేల కోట్లు, ఇసుక రూ.10వేల కోట్లు, ఆస్తిపన్ను పెంపు రూ.7వేల కోట్లు, డ్రైనేజీ-నీటిపన్ను పెంపు రూ.4వేల కోట్లు, విద్యుత్ చార్జీల పెంపు

మిగతా 2లో



## ప్రజలు సత్ప్రవర్తన కలిగి ఉండాలి



4 పేజీ

## విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి



3 పేజీ

## కార్డన్ సెర్చ్ పేరుతో దళిత,గిరిజనులను ఇబ్బంది పెట్టొద్దు



4 పేజీ

## స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికలకు

# కలిసి పనిచేద్దాం



- కొత్త జిల్లాలో తొలిసారిగా జరుగుతున్న ఎన్నికలకు అందరి సహకారం ఉండాలి
- తుది ఓటరు జాబితా తర్వాత 16 వేల దరఖాస్తులు వచ్చాయి
- జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికలకు కలిసి పనిచేద్దామని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ అంశంపై రాజకీయ పార్టీ ప్రతి నిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త జిల్లాలో తొలిసారిగా జరుగుతున్న ఎన్నికలకు అందరి సహకారం ఉండాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను నిబంధనలను తూచాపాటించి నిష్పక్షపాత పారదర్శ కంగా ఎన్నికలనిర్వహించడంలో కలిసి ముందుకు

మిగతా 2లో



## ఇసుక రీచ్ పెట్టద్దంటూ

# గ్రామస్తుల నిరసన



**వీరబల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మాండవ్య నది నుంచి ఇసుక రీచ్ పెట్టి ఇసుక తరలించినట్లైతే మాబోర్లు అడు గింటి పంటలు దెబ్బతిం టాయని బొంగావాండ్లపల్లి గ్రామస్తులు ప్రతిమా ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బందిని అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు మాట్లాడుతూ రాయచోటి చుట్టు పక్కల మండవ్య నదిలో ఇసుక ఉన్న వీరబల్లి నుంచి ఎందుకు ఇసుక రీచ్ పెట్టి మానోర్లు కోడుతున్నారని వాపోయారు. ఇప్పటికే నీరు అడుగింటి పంటలు దెబ్బతిని మేము బాధ పడుతుంటే మా మోటార్లు చుట్టు ప్రతి ఏటా రీచ్లు పెడతామంటూ బెదిరిస్తున్నారని అన్నారు. ప్రతిమా ఇన్ఫ్రా సిబ్బందికి వత్తాసు పలుకుతూ పోలీస్ సిబ్బంది అనుమతులు ఉన్నాయని ఉన్నతాధికారులతో మాట్లాడుకోమని స్థానిక ఎస్సై చంద్రమోహన్ గ్రామస్తులపై వాదించారు. మా గ్రామానికి రహదారి కూడా సరిగా లేదని రీచ్లు పెట్టి వాహనాలు తిరుగుతుంటే విద్యార్థులకు, రైతులకు మండల కేంద్రానికి వచ్చే అవకాశాలు లేవని తెలిపారు.

## నిరుపయోగంగా

# రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్వార్టర్స్

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కార్యాలయాల సముదాయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్వార్టర్స్ ఉండడము విధితమే. మండలంలో ఇంతకుమునకు ఎంఆర్ఐ ,ఎఆర్ఐలు ఉండేవారు. అప్పుడు ఈ భవనమును ఉపయోగములో ఉండేది. నిత్యం ప్రజలతో కలకలలాడుతూ చుట్టుపక్కల ఎలాంటి అపరిశుభ్రత లేకుండా ఉన్న పరిస్థితి నేడు అందుకు పూర్తి విరుద్ధంగా అక్కడ ప్రస్తుతం ఉన్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆ బాగున్నాను ఉప యోగించకపోవడం వలన అక్కడ అనేక రకాల అసాంఘిక కార్యకలా పాలకు నిలయంగా ఆ భవనం ఉంది మందుబాబులు ఆ భవనం తాగి బాటిల్స్

మిగతా 2లో



## మీరు చేస్తే సంసారం .. ఇతరులు చేస్తే వ్యభిచారమా : కొనిరెడ్డి




**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్:** గతంలో కొత్తపల్లి పంచాయతీలోని కొంతమంది వార్డు సభ్యులను ఎమ్మెల్యే రాచమల్లు కొనుగోలు చేయలేదా అని ప్రశ్నించారు. మీరు చేస్తే సంసారం, ఇతరులుచేస్తే వ్యభిచారమా అని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కొర్రపాడు రోడ్డులో ఉన్న కొనిరెడ్డి ఆయిల్‌మిల్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురి ని ప్రలోభాలు పెట్టి పార్టీ పిరాయింపులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. ప్రొద్దుటూరు వైసీపీ అసెంబ్లీ టికెట్ అధిష్టానం ఎవరికి కేటాయించలేదని ఒకవేళ రాచమల్లుకు కేటాయిస్తే ఓటమి తప్పదు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ టికెట్‌ను నాతోపాటు, మైనారిటీకి చెందిన ఇఫ్రాన్‌భాష, బీసీలకు కేటాయించిన ట్లయితే ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వీరు కూడాటికెట్ ఆశిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో 13వ వార్డు కౌన్సిలర్ ఇఫ్రాన్ భాష, మాజీ జెడ్పిటిసి వెల్లాల భాస్కర్, యువ నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టియు ఇంజనీరింగ్ కాలేజీలో క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమం



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** టాప్ అకాడమీ బెంగళూరు వారి ఆధ్వర్యంలో జెఎన్టియు కాలేజ్ఆఫ్ ఇంజనీరింగ్ పులివెం దులలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ప్రస్తుతం నాలుగో సంవత్సరం బీటెక్ చదువుతూ టాప్ అకాడమీకి రిజిస్టర్ అయిన 108మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరందరికీ ఆన్లైన్ టెస్ట్ గ్రూప్ డిస్కషన్ ఇంటర్వ్యూస్ నిర్వహించారు ఇందులో 10మంది సెలెక్ట్ అయ్యారు,వీరిలో సిఎస్ఈ నుండి 5 మంది ఈసిఈ నుంచి ముగ్గురు, నుంచి ఒకరు సివిల్ నుంచి ఒకరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఎంపికైన విద్యార్థులను మరియు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాధాకృష్ణని, అసిస్టెంట్ ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ సాంబయ్యాని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడకుండా వైసీపీ చర్యలు




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ప్రజలు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడకుండా వుండాలనే లక్ష్యంతోనే వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రొద్దుటూరు కు చెందిన వసంత ఓబులమ్మ అనే మహిళకు మంజూరైన.4 లక్షల రూపాయలు, షేక్ మహ్మద్ షారూక్ కు మంజూరైన 5లక్షల 30 వేల రూపాయల చెక్కులను ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైద్యం విషయంలో ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతోనే ఆరోగ్య శ్రీ, ఆరోగ్యశ్రీ వర్తించని జబ్బులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తూ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు భరోసా ఇస్తోందని వివరించారు.

## పోలింగ్ స్టేషన్ల పరిశీలన

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పరిశీలించారు. వీటిలో భాగంగా పులివెందుల ముద్దనూరు రోడ్ నందు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలోని పోలింగ్ స్టేషన్ (72,73)లను పరిశీలించి పోలింగ్ స్టేషన్లో అవసరమైన మౌలిక వసతులు, ఇతర సదుపాయాల సిబ్బంది గురించి మరియు సిబ్బంది భద్రత తదితర విషయాల గురించి స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు కాలేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టిడిపితోనే అభివృద్ధి : నంద్యాల వరదరాజల రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో గురువారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి యువనాయకులు నంద్యాల కొండారెడ్డి కార్యక్రమంలో భాగంగా 62వ రోజు మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీలో బొంగు బజారు గ్రీన్ ల్యాండ్స్ నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిఫెస్టోని ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని గెలిపించాలని ప్రచారం చేస్తున మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి యువనాయకులు నంద్యాల కొండారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగముని రెడ్డి ,తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ సూర్య నారాయణ రెడ్డి వార్డ్ నెంబర్ ఇస్మాయిల్ మాజీ ఎంపిటీసీలు పేట రమణ ఖదీర్ నారాయణ రెడ్డి బ్రంహయ్య ఖాదర్ బాషా ఎమ్మనూరు శేఖర్ రెడ్డి చెల్లుబోయిన రామకృష్ణ చింతల సాయి మనోజ్ కుమార్ చింతల నారాయణ రావు కార్యక్రమంలో మార్తల గురివిరెడ్డి ద్వార్శల రాఘవ రెడ్డి అర్కటవేముల కృష్ణారెడ్డి శ్రీధర్ రెడ్డి గోపవరం లక్ష్మణ్ శెట్టిపల్లె భాస్కర్ రెడ్డి పాములేటి నర్సింహులు ఎరన్న బద్వేలి రవీంద్రారెడ్డి వద్దిరెడ్డి రామముని రెడ్డి చీమల రాజశేఖర్ రెడ్డి బి.సుబ్బారెడ్డి నంగనూరు పల్లె గురప్ప నక్కలదిన్నె సుబ్బారెడ్డి బద్వేలి ఎల్లారెడ్డి పి.సుబ్బారెడ్డి పల్లేటి రాముడు అయ్యవారి పల్లె శివరాం దస్తగిరి రెడ్డి రిటైర్డ్ లెక్చరర్ జిసిపుల్లయ్య ప్రతాపరెడ్డి గుండ్లూరు రమణ పల్లా శంకర్ నారాయణ శ్రీరామమూర్తి మార్తల సుధాకర్ రెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి నంద్యాల ప్రసాద్ రెడ్డి నంద్యాల భార్గవ్ రెడ్డి నంద్యాల ముకుంద్ రెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి చిన్నశెట్టి పల్లె నరసింహ రెడ్డి చంద్రమోహన్ రెడ్డి రిటైర్డ్ ఆర్మీ వెంకటయ్య ఎర్రన్న నాగార్జున ద్వార్శల వెంకటరామరెడ్డి సాకం నాగేశ్వర్ రెడ్డి ప్రసాద్ ఆంజనేయులు తలారి పుల్లయ్య తలారి రమేష్ కేశేపల్లి నాగరాజు కేశేపల్లి పరమేశ్ టిఎన్ఎస్ఎఫ్ రాజేష్ మోష గూడామల్లి ఈశ్వరరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ వెంకటసుబ్బయ్య ప్రతాప్ రెడ్డి వెంకటస్వామి సాంబశివుడు మార్తల శేఖర్ రెడ్డి మార్తల భాస్కర్ రెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి భోగాల గంగిరెడ్డి కాట్ రెడ్డి దొడియం వెంకటసుబ్బారెడ్డి బిబాబు మైనార్టీ నాయకులు మదార్,గఫార్,షామీర్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసి పని చేద్దాం

**(మొదటి పేజీ తరువాయి)**సాగుదాం అన్నారు. గత అక్టోబర్లో ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించినప్పుడు జిల్లాలో 13,58,165 మంది ఓటర్లు ఉన్నారు. ఏడాది జనవరి 22న తుది జాబితాను ప్రచురించినప్పుడు 14,02,808 మంది ఓటర్లు నమోదు కావడం జరిగింది. ఇందులో 3.18 శాతం పెరిగి 82,952 మంది అదనంగా నమోదు కాగా 38, 309 మందిని తొలగించడం జరిగిందన్నారు. తుది ఓటర్ జాబితా ప్రచురణ అనంతరం సుమారు 16 వేల దరఖాస్తులు వచ్చాయని వాటన్నింటినీ త్వరగా పరిశీలన పూర్తి చేసి పరిష్కరించాలని నియోజకవర్గ ఈఆర్వోలను ఆదేశించడం జరిగిందన్నారు. చేర్పులు, తొలగింపులు, సవరణలతో ఓటరు జాబితాను స్వచ్ఛీకరించడంలో జిల్లా యంత్రాంగం మొత్తం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వామ్యం కావాలి. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను దృష్టికి తీసుకురండి. సత్యమైన, వాస్తవ సమాచారంతో ఏవైనా కంప్లైంట్స్ ఉంటే వ్రాతపూర్వకంగా ఇవ్వండి. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను కూడా రాతపూర్వకంగా అందజేయాలని రాజకీయ పార్టీలను కలెక్టర్ కోరారు. సమస్యాత్మక కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్, అదనపు బలగాలు ఉంటాయి. ఈసారి ప్రతి సమస్యత్మక పోలింగ్ కేంద్రంలో జరిగే పోలింగ్ సరళిని సీసీ కెమెరా వెబ్ కాస్టింగ్ విధానంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్వయంగా పర్యవేక్షణ చేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ఇంకా ఓటర్లుగా నమోదు కాని వారు, 18-19 సంవత్సరాల యువత ఫామ్ 6 లో ఓటరు నమోదుకు నేరుగా లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా తుది జాబితా ప్రచురణ అనంతరం ఒకే ప్రాంతం నుంచి ఎక్కువ తొలగింపులు వస్తున్నాయని, ఒకే వ్యక్తి పేరుతో రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని, అలాగే డూప్లికేట్, డబుల్ ఓట్లు ఉన్నాయని వాటన్నిటిని సరి చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. అలాంటి వాటిపై స్పష్టమైన ఆధారాలతో రాత మూలకంగా అందజేస్తే శతస్థాయిలో పరిశీలించి వాటిని సరి చేయడానికి తప్పనిసరిగా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు వెలిబుచ్చిన సందేహాలకు కలెక్టరు సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, మదనపల్లి ఆర్డీఓలు రంగస్వామి, మోహన్ రావు, హరిప్రసాద్, ఈఆర్ఓలు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## సీఎం జగన్ రెడ్డి కాదు.. జలగరెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)** రూ.30వేల కోట్లు, పెట్రోల్-డీజల్ ధరల పెంపు రూ.50వేల కోట్లు, ఆర్టీసీ ఛార్జీల పెంపు రూ.15వేల కోట్లు, రిజిస్ట్రేషన్ల ఛార్జీల పెంపు రూ.14వందల కోట్లు, రేషన్ సరుకుల ధరల పెంపు ద్వారా రూ.12వందల కోట్లు ప్రజలపై అదనపు భారం పడిందని ఆరోపించారు.బిజెపితో పొత్తు పెట్టుకోవాలని టిడిపి, జనసేన నిర్ణయించడం గర్హనీయమని తులసిరెడ్డి అన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం, ద్రోహం చేసిందని అటువంటి బిజెపితో టిడిపి, జనసేనల పొత్తును రాష్ట్ర ప్రజలు కూడా ద్రోహపు పార్టీలుగానే పరిగణిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షర్మిలమ్మకు 1+1 కుదించడం శోచనీయమని తులసిరెడ్డి అన్నారు. 4+4 బద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 42 మద్యం బాటిళ్లు స్వాధీనం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల ఎస్సై మల్లికార్జున రెడ్డికు రాబడిన సమాచారము మేరకు గురువారం తన సిబ్బందితో కలిసి పోరుమామిళ్ల పట్టణం అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రభుత్వ అనుమతి లేకుండా 42 మద్యం బాటిల్స్ ను కలిగి ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకుడు చిన్న ఎరసాల గ్రామానికి చెందిన కొట్టం తిరుపతయ్య అను వ్యక్తి వద్దనుండి స్వాధీనం చేసుకుని నమోదు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఏఎస్ఐ రాజశేఖర్ రెడ్డి కానిస్టేబుల్ సుబ్బయ్య పాల్గొన్నారు.

## నిరుపయోగంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్వార్టర్స్

**(మొదటి పేజీ తరువాయి)**వేయడం జరుగుతుంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆ భవనాన్ని ఉపయోగించుకుంటే ఎలాంటి అసౌకర్యం ఉండదని ప్రజలు చర్చించుకుంటున్నారు సంబంధిత మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వివరణ త్వరగా దాదాపు ఇటీవల కాలం ఆ భవనం అపరిశుభ్రంగా ఉన్నమాట వాస్తవమో కానీ దగ్గరలో తొందరలోనే ఆ భవనాన్ని కచ్చితంగా కార్యాలయం గా ఉపయోగించుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు మండలంలోనూ గ్రామాలలోనూ రాత్రిపూట విధి దీపాలు వెలుగుతున్నాయి అనడంలో సందేహమే లేదు కానీ చిట్వేలి మండల కార్యాలయాల సముదాయం సాయంత్రం 6 గంటల తర్వాత దాటిన తర్వాత ఆ ప్రాంతమంతా కారు చీకటితో ఉండడంతో అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి స్థానిక పంచాయతీ వారు మండల కార్యాలయాల సముదాయంలో వివిధ దీపాలు వెలిగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉద్యోగాల పేరుతో హరివరం సుభాషిణి డబ్బు వసూలు

### -2.60 లక్షలు ఫోన్‌పే ద్వారా వసూలు

**దువ్వూరు, మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం, చాగలమర్రి గ్రామంలోని కూలూరు రస్తా కాలనీకి చెందిన వాలంటీర్ హరివరం సుభాషిని ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆమెపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామానికి చెందిన వాలంటీర్ హరివరం సుభాషిణి మండలంలోని పలు పాఠశాలల్లో వివిధరకాల ఉద్యోగాలు ఉన్నాయనివాటిని ఇప్పిస్తామంటూ అందరిని నమ్మబలికింది. ఈ నేపథ్యంలో దువ్వూరు మండలంలోని ఇడమడక గ్రామానికి చెందిన నిరుద్యోగులుఅయిన కేశ లావణ్య, ముద్దం సురేంద్రలు ఒక్కొక్కరు 1.30 లక్షల ప్రకారం మొత్తం 2.60 లక్షలు వాలంటీర్ ఖాతాకు ఫోన్ పే ద్వారా జమ చేశారు. వీరికి కాస్ ఫౌండేషన్ పేరుతో ఉద్యోగాలు కల్పించినట్లు పోస్టింగ్ ఆర్డర్ కూడా ఇచ్చారు. ఉద్యోగాలు వచ్చాయన్న ఆనందంతో నిరుద్యోగులు కొంతకాలం ఆయా పాఠశాలలో విధులు కూడా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం కాస్ ఫౌండేషన్ గురించి తమకు ఎలాంటి అప్రూవల్ లేదని మీరు విధులకు రావద్దని చెప్పడంతో నిరుద్యోగులు మోసపోయినట్లు గ్రహించారు. దీంతో మోసపోయిన నిరుద్యోగులు తాము ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వాలని వాలంటీర్ సుభాషిణిని పలుమార్లు కోరిన డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితులు దువ్వూరు పోలీసులను ఆశ్రయించారు. దీంతో దువ్వూరు పోలీసులు వాలంటీర్ హరివరం సుభసినిపై కేసు నమోదు చేశారు. ఇంకా ఇలాంటి నిరుద్యోగ బాధితులు ఆళ్లగడ్డ తాలూకాలో చాలామంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇడమడక గ్రామానికి చెందిన ఇద్దరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దువ్వూరు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## 26 మద్యం బాటిళ్లు పట్టివేత



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరు గ్రామం సమీపంలో గోరి స్వామి దర్గా సమీపంలో అక్రమంగా మందు అమ్ముతున్న , పెద్ద జొన్నవరం గ్రామానికి చెందిన దుల్లా కనకరాజు అను వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద 26 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. గురువారం పోలీసు స్టేషన్ కు అందిన సమాచారం మేరకు గోరి స్వామి దర్గా వద్ద సందర్శించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కనకరాజు ను అదుపు లోకి తీసుకుని, అతని వద్ద ఉన్న 26 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## మంచి రహదారి ప్రవర్తన అలవర్చుకోవాలి

### -అర్బన్ సీఐ శంకర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** సురక్షితమైన డ్రైవింగ్ మరియు మంచి రహదారి ప్రవర్తన కలిగి ఉండడం రహదారి భద్రతకు మద్దతు ఇచ్చే ప్రధాన అంశాలని పులివెందుల అర్బన్ సీఐ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మరియు అర్బన్ సీఐ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఆర్టీవో కార్యాలయం నందు 35వ జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్స్‌కి రహదారి భద్రతకు దోహదపడే అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అధిక వేగం, అలసట, ఒత్తిడి పేలవమైన డ్రైవింగ్ నైపుణ్యాలతో మానవ తప్పిదాల కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని వీటి నివారణకు గాను రహదారి భద్రతకు మద్దతు ఇచ్చే అంశాలపై అవగాహన కలిగి ఉండడమే మార్గం అని వాటిలో భాగంగా సురక్షితమైన డ్రైవింగ్ మరియు మంచి రహదారి ప్రవర్తన కలిగి ఉండడమే రహదారి ప్రమాదాల నివారణకు మార్గమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ అరుణ్ రెడ్డి, మోటార్ వెహికల్ కార్యాలయ సిబ్బంది, ఆటో డ్రైవర్లు మరియు శిక్షణ కలిగిన వాలంటీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దినసరి కూరగాయల మార్కెట్ వేలం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో దినసరి వేలం పాటను నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు గురువారం మున్సిపాలిటీలోని దినసరి కూరగాయల మార్కెట్ 14, 13 వేలకు పో రెడ్డి మహేష్ రెడ్డి తగ్గించుకున్నారు అలాగే బండ్ల మెట్ల నాలుగు లక్షల 55వేలకు షేక్ అమీర్ దక్కించుకున్నారు అలాగే బస్టాండ్ గేటు మోటార్ సైకిల్ స్టాండు వి రామలక్ష్మి 5, 5 8 వేలకు దక్కించుకున్నారు అలాగే కబేలా మార్కెట్ను రెండు లక్షల 18 వేలకు షఫీ ఉన్నిసా బేగం దక్కించుకున్నారు ఈ వేలం పాటలో అదనంగా 18 శాతం జిఎస్టి తో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు మొత్తంగా 31 లక్ష 55 320తో వేలంపాటలను తగ్గించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వేలంపాట 2024 25 సంవత్సరాల సంబంధించి అమలులో ఉంటుందని తెలిపారు.



# విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

**-బిఎపి విద్యుత్ స్ట్రగుల్ కమిటీ స్టేట్ జనరల్ సెక్రటరీ వెన్నపూస సుబ్బిరెడ్డి**



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పిలుపులో భాగంగా గురువారం డాక్టర్ ఎంవిఆర్ఆర్ టిపిపిలో కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్ట్రగుల్ కమిటీ జనరల్ సెక్రటరీ వెన్నపూస సుబ్బిరెడ్డి మాట్లాడుతూ ప్రతి పక్ష నాయకుడి గా ప్రజా సంకల్ప పాదయాత్ర లో ఎర్రగుంట్ల జరిగిన బహిరంగ సభలో వైస్ .యస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తాను అధికారం లోకి వస్తే విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరినీ పెర్మనెంట్ చేస్తానని హామీ ఇచ్చారని కానీ ఆయనఅధికారంలోకి వచ్చి 5సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ఆ హామీ గురించి విస్మరించారని విమర్శించారు. మాట తప్పుదు మడమ తిప్పుదని నమ్మిన కార్మికుల మోసం చేయద్దని డిమాండ్ చేసారు. అలాగే విద్యుత్ రంగములో థర్డ్‌పార్టీ విధానము తొలగిం చాలని విద్యుత్ యాజమాన్యాలే డైరెక్ట్‌గా కాంట్రాక్టు కార్మికులకు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. దీని ఫలితముగా కాంట్రాక్టర్లకు సూపర్వైజర్ చార్జిల పేరుతో కోట్లాది రూపాయలు అప్పనంగా చెల్లించాల్సిన అవసరం ఉండదని కోట్లాది రూపాయలు యాజమా న్యానికి అదాఅవుతుందని చెప్పిన యాజమాన్యం స్పందించకపోవడం దారుణమన్నారు. అలాగే 2022 ఏప్రిల్ నుండి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాల్సి వుండగా కానీ 2023 ఆగష్టు నుండి పెంపుదల చేసిందని నెలల వేతన పెరుగుదల అరియేర్స్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. విద్యుత్ రంగం లో పర్మనెంట్ ఉద్యోగులు చేస్తున్న పనినే కాంట్రాక్టు కార్మికులు చేస్తునందున సుప్రీమ్ కోర్ట్ తీర్పుని గౌరవించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని .ప్రతి పక్ష నేత హోదాలో గత ప్రభుత్వ సమయములో నిండు అసెంబ్లీ లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేసారని అయన డిమాండ్‌నే మేము గుర్తు చేస్తున్నామని అన్నారు. ఆర్టీపీపీలో అనేక మ్మంది కాంట్రాక్టు కార్మికులు డిప్లొమా డిగ్రీ లాంటి విద్యార్హత ఉన్నపటికీ వారిని అన్‌స్కిల్డ్ వేతనాలనే ఇస్తున్నారని వారికీ కేటగిరైజేషన్ చేయాలనీ కోరారు .ఈ ధర్నా లో స్ట్రగుల్ కమిటీ నాయకులు వెంకటస్వామి హరి ఓబుల్ రెడ్డి, వి.గంగయ్య నాగేంద్ర, డి పుల్లరెడ్డి, జి చంద్ర శేఖర్, రమణ, రామ్ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ ధర్నా కు స్టాఫ్ వర్కర్స్ యూనియన్ నాయకులూ పి.శివయ్య, రాము మద్దతు తెలిపారు.

# ప్రజా ప్రయోజనాల కోసం వైసీపీ కృషి

### - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రజా ప్రయోజనాల కోసం వైసీపీ కృషి చేస్తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ప్రొద్దుటూరు అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డు సుందరాచార్యుల వీధి బిజిఆర్ వద్ద నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని దాదాపు 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు ప్రొద్దుటూరు అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. సంవత్సరంలోని 300 రోజులలో తమను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్న ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలతోనే కనిపిస్తున్నామని వివరించారు. గతంలో 35 అడుగులు వున్న బిజిఆర్ రోడ్డు ప్రస్తుతం 15 అడుగులకు కుచించుకుపోయిందని, గత పాలకులకు అభివృద్ధిపై చిత్తశుద్ధి లేక పట్టించుకోలేదని తాము ఈ రోడ్డు ను డ్రైనేజీ వ్యవస్థ తో కలిపి 35 అడుగులకు విస్తరించి నిర్మిస్తున్నామని, ఇది ప్రజలకు ప్రయోజనకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు,



మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజామోహిద్దీన్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగశేషా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మైనార్టీ నాయకులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ బిఎస్ఎఫ్ సైనికుడు మృతి

**ములకలచెరువు మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని చౌడ సముద్రం పంచాయతీ చుంచువారిపల్లి చెందిన నాగభూషణం నాయుడు (57) సుమారు 22 ఏళ్ల పాటు బిఎస్ఎఫ్ లో పనిచేశాడు. అయితే బిఎస్ఎఫ్లో రిటైర్ అనంతరం బెంగళూరు రిలయన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. నాగభూషణం నాయుడు కుటుంబం మదనపల్లి కాపురం ఉంటున్నారు.అక్కడ నుండి బుధవారం ఉదయం బెంగళూరు వెళ్తుండగా హోస్కోట్ సమీపంలో నాగభూషణనాయుడు ప్రయాణి స్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగావస్తున్న కారుఢీకొంది.ఈ ప్రమాదంలో నాగభూషణం నాయుడు తీవ్రంగాగాయపడ్డాడు. అనంతరం బెంగళూరులో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నాగభూషణం నాయుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న కలికిరి బిఎస్ఎఫ్ ఎస్ఐ తిమ్మిరెడ్డి, అన్నమయ్య జిల్లా బిఎస్ఎఫ్ సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రెడ్డిలు సుంచువారిపల్లి చేర్చుకుని అంత్యక్రియల కోసం 8000 ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులు అందజేశారు. నాగభూషణ్ నాయుడుకు భార్యతో పాటు ఇద్దరు కుమర్తెలు ఉన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

### -నిందితుడు అరెస్ట్

పెద్దమండ్యం, మేజర్ న్యూస్: పెద్దమండ్యం మండల కేంద్రంలో కాపురం ఉంటున్న దశరథ్ (26) గత కొంత కాలంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో వెళ్లి దశరథ్ ఇంట్లో సోదాలు చేపట్టి మద్యం స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నారు.



## సోమశిల వెనుక జలాలలో 15.60 లక్షల చేప పిల్లలు విడుదల



**నందలూరు మేజర్ న్యూస్:** మండలంలోని కోనాపురం గ్రామంలోని సోమశిల వెనుక జలాల నందు గురువారం డి ఎఫ్ ఓ లు సుస్మిత,ఇరిగేషన్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 15.60 లక్షల చేప పిల్లలను సోమశిల వెనుక జలాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 40 శాతం సబ్సడీతో పలమనేరు, కృష్ణా పురం, చిత్తూరు జిల్లా, కళ్యాణదుర్గం, తిరుపతి జిల్లా నుండి 15.60 లక్షల చేప పిల్లలు తెప్పించి విడుదల చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిఓలు ఆర్. రాంమోహన్, జె.వి.రమణ, ఎం.ప్యాని, సుబ్బనరసయ్య, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

## అవయవదానంపై అపోహలు తొలగించాలి

### - డైరెక్టర్ కుమారస్వామిగుప్తా




**వేంపల్లె మేజర్ న్యూస్:** ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో అవయవదానం పై ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం ట్రిపుల్ ఐటి ఎన్ఎస్ఎస్ 9,13 ప్రోగ్రాం అధికారులు అనిల్ కుమార్ రెడ్డి, అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ కుమారస్వామిగుప్తా హజరై మాట్లాడారు. సమాజంలోని ప్రజలకు అవయవదానంపై ఉన్న అపోహలు తొలగించేందుకు ప్రతి సర్వీసు వాలంటీర్ కృషి చేయాలన్నారు. అవయవదానం ప్రాముఖ్యత, అవసరాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అలాగే అవయవదానం క్యాంపెన్ దిగ్విజయంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు ఇందుమతి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్డన్ సెర్చ్ పేరుతో దళిత,గిరిజనులను ఇబ్బంది పెట్టొద్దు

### - బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కార్డన్ సెర్చ్ పేరుతో మదనపల్లి పట్టణంలోని గాంధీపురం మరియు ఇతర దళిత,గిరిజన,వెనుకబడిన కాలనీలపై పోలీసుల దాడులు తగవని బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ పేర్కొన్నారు.బుధవారం గాంధీపురం కాలనీలోకి పోలీసులు వచ్చి కార్డన్ అండ్ సెర్చ్ పేరుతో ఇళ్లకు తలుపులు కొట్టి అక్కడ ఉన్న వాహనాలను తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.పోలీసులు విధి నిర్వహణలో భాగంగా రాజ్యాంగ బద్ధంగా చేసే ఏకార్యక్రమాన్ని అయినా మేము స్వాగతిస్తామని అలాగని కావాలని పనికట్టుకొని కేవలం ఎస్సీ,ఎస్టీ,బీసీ కాలనీలనే టార్గెట్ చేస్తూ చేసే కార్డన్ అండ్ సెర్చ్ కి తాము వ్యతిరేకమని తెలియజేశారు.గాంధీపురం,కుమారపురం,నక్కలదిన్నె తాండ,చంద్ర కాలనీ,బాబు కాలనీల్లో కూలీ చేసుకునే వారు బడుగు,బలహీన వర్గాలు ఉంటారు కనుక అక్కడ కార్డన్ అండ్ సెర్చ్ చేస్తే కోట్లాది రూపాయలు డబ్బు గాని విదేశీ మద్యం గాని దొరకవని,నిజంగా విదేశీ మధ్యము కోట్లాది రూపాయల డబ్బులు బంగారు అక్రమ నిలువలు వస్తువులు దొరకాలంటే అప్పారావు వీధి,ఎస్బిఐ కాలనీ,రెడ్డప్ప నాయుడు కాలనీ,పి అండ్ టి కాలనీ,సొసైటీ కాలనీల్లో కార్డన్ అండ్ సెర్చ్ చేస్తే దొరుకు తాయి తప్ప పేదలు ఉండే ఇలాంటి కాలనీలో కాదని నిజంగా వాళ్లకు దమ్ము ధైర్యం ఉంటే పై కాలనీలలో వెళ్లి వాళ్ళ తలుపులు తట్టి వాళ్ళింట్లో ఉన్నటువంటి వస్తువులు డబ్బులు తీసుకొచ్చి సీజ్ చేయాలని హితవు పలికారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ కాలనీలకు వచ్చి తలుపులు తట్టి మా మహిళలను భయ భ్రాంతులకు గురి చేసే ప్రయత్నాలు చేయవద్దన్నారు.అగ్రకులాల కాలనీలకు వెళ్లి కనీసం వాళ్ల తలుపుతట్టే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మరియు గాంధీపురం ప్రజలు పాల్గొన్నారు.



## మిట్స్ కళాశాలను సందర్శించిన ఎన్.సి.సి గ్రూప్ కమాండర్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)ను గురువారం ఎన్.సి.సి గ్రూప్ కమాండర్ కల్నల్ వై.దుంగ్రకోటి, ఎన్.సి.సి గ్రూప్‌హెడ్ క్వార్టర్స్, తిరుపతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలోని యెన్.సి.సి క్యాడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ,ఎన్‌సీసీ ఉద్దేశ్యం విద్యార్థులను పాఠశాల దశ నుంచే సైన్యంలో చేరేలా ప్రోత్సహించడమని,యువతలో సైన్యం పట్ల అవగాహన కల్పించేందుకు,సైనిక స్థాయిలో వారిని సిద్ధం చేసేందుకు ఇది ఏర్పడిందన్నారు.ఎన్.సి.సి శిక్షణ ద్వారా విధ్యార్ధులలో ధైర్యసాహసాలు,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,లౌకిక దృక్పథం, సాహసం,క్రీడాస్ఫూర్తి నిస్వార్ధ సేవా భావాలు పెంపొందించబడతాయని, శిక్షణా సమయంలో విధ్యార్ధులకు డ్రిల్,షూటింగ్,ఫిజికల్ ఫిట్నెస్,మ్యాప్ రీడింగ్,ఫస్ట్ ఎయిడ్,గ్లైడింగ్,బోట్ పుల్లింగ్,సెయిలింగ్ తోపాటు క్యాంప్ ట్రైనింగులో ఆర్మీ,నేవీ,ఎయిర్ ఫోర్స్ అవసరాలకు తగ్గట్లు ప్రాథమిక సైనిక శిక్షణ ఇస్తారని,వీటి పై విద్యార్థులకు అవగహన పెంచి,విద్యార్థులలో ఎన్.సి.సిపై చైతన్యం నింపి ప్రోత్సహించాలన్నారు.ప్రస్తుతం ఉన్న టెక్నాలజీకి తగ్గట్టుగా ఎన్.సి.సి క్యాడెట్లకు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్,డ్రోన్ టెక్నాలజీ,డేటా సైన్స్,సైబర్ సెక్యూరిటీ రంగాలలో,దేశ రక్షణకు కావలిసిన పరిశోదనలు చేసే వీలు కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇంటెర్న్‌షిప్ రూపంలో ఇస్రో,డిఆర్ డిఓ లాంటి సంస్థలో అవకాశాలు కూడా ఇస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.బి.టెక్ చదువుతున్న ఎన్.సి.సి క్యాడెట్స్ కు ఎస్.ఎస్.బి,ఎన్.సి.సి స్పెషల్ ఎంట్రీ స్కీం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్స్ సాధించిన విజయాలకు ఆయన ప్రశంసల వర్షం కురిపించారు.ఈ కార్యక్రమంలో కల్నల్ అజయ్ బాస్నెట్,ఆఫీసర్ కమాండెంట్ మరియు మేజర్ టి.లోగనాథన్ ఆడమ్ ఆఫీసర్,35 ఆంధ్ర బెటాలియన్,చిత్తూరు మరియు లెఫ్ట్ నెంట్ కల్నల్ సంజయ్,తిరుపతి గ్రూప్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

### -రౌడీయిజం చలాయిస్తే జైలుకెళ్ళక తప్పదు.

### -ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు.



**సిద్దవటం మేజర్ న్యూస్:** త్వరలో అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల జరగనున్నాయని ప్రజలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం దిగువపేట గాంధీ వీధిలో బుధవారం రాత్రి కొంత మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీయిజం చలాయిస్తే జైలుకెళ్ళల తప్పదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా యువత బైక్ తోలేటప్పుడు అతిగా వెళ్లడం మానుకోవాలని ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్నేహపూర్వంగా ఉండాలని ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పెద్ద ఓబన్న పాల్గొన్నారు.

## బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీనే




**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడి లాగా ఉందని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి అన్నారు గురువారం జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నేత మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీనే అని అందులో రాష్ట్ర అభివృద్ధి ఎక్కడా అని ప్రశ్నించారు. బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత అయితే ఖర్చులు పీసరంత అన్నారు. రూ.13వేల కోట్ల రెవెన్యూ లోటును.. రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే అన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవన్నారు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లు అన్నారు. వైసీపీ హయాంలో ధరల పెంపు పన్నుల భారం తప్ప మరేమీ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, బూసి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బరాజా,పాల్గొన్నారు.

## జయహెూ బిసి సభను విజయవంతం చేయండి

### -మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం టీడీపీ మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ స్థానిక బస్టాండ్ సమీపంలో శుక్రవారం జరుగు జయహెూ బి సి సభను జయప్రదం చేయాలనీ టీడీపీ మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ పిలుపునిచ్చారు. టీడీపీ ఆదేశాలు మేరకు జయహెూ బీసీ సభ ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఈ సభకు టీడీపీ –జనసేన నాయకులు, మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, తదితర నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## గడప గడపకు సంక్షేమ ఫలాలు వైసీపీతోనే సాధ్యం



**సిద్దవటం మేజర్ న్యూస్:**గడప గడపకు సంక్షేమ ఫలాలు వైసీపీతోనే సాధ్యమని వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దపల్లిలో గురువారం సాయంత్రం గ్రామస్తులు ఆమెకు స్థానికులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు నవరత్నాలు పేరిట పేదలకు ఇల్లు, వైఎస్ఆర్ పింఛన్ కానుక, అమ్మఒడి, చేయూత, జగనన్న గోరుముద్ద, ఆరోగ్య సురక్ష, విద్యాదీవేన, వసతి దీవెన, ఈబిసి నేస్తం, కాపు నేస్తం, నేతన్న నేస్తం, రైతు భరోసా, మత్స్యకార భరోసా, రూ.25 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించేందుకు 124 సార్లు బటన్ నొక్కిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో రెండు బటన్ లను నొక్కి మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు కోసువారిపల్లెలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని టిటిడి అధికారులు తెలిపారు. తొమ్మిదవ తేదీ అంకురార్పణ, పదో తేదీన ధ్వజారోహణం, 11న శేష వాహనం, 12న ముత్యపు పందిరి వాహనం,13న కల్పవృక్ష వాహనం, 14న సూర్యప్రభ వాహనం, 15న సర్వభూపాల వాహనం, 16న రథోత్సవం, 17న పల్లకి ఉత్సవం, 18న వసంతోత్సవం, 19న స్నపన తిరుమంజసంతో వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని టీటీడీ అధికారులు విలేకరులకు తెలిపారు.ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు టీటీడీ కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు.

# విద్యతోనే ఉన్నతమైన విలువలు జడ్జిగా ఎంపికైన ప్రశాంతకు ఘన సన్మానం



**పీలేరు మేజర్‌న్యూస్ :** విద్యతోనే ఉన్నతమైన విలువలు పొందవచ్చునని పీలేరు తహసిల్దార్ మహబూబ్ బాషా అన్నారు.ఇటీవల జడ్జిగా ఎంపికైన రిటైర్డ్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనాథ్ తనయుడు ప్రశాంత్ కు వాళ్ల స్వగ్రామమైన పీలేరు మండలం ముదుపులవేముల గ్రామం విద్యానగర్లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఎం.ఎస్.పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలోసన్మానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీలేరు తాసిల్దార్ మహబూబ్బాషా , పీలేరు అదనపు ఎస్ఐ రమణ ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు వై రవీంద్ర మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ్ల శ్రీనివాసులు, ఎం ఎస్ పి తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దుమ్ము చిన్న, ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ యువసేన అధ్యక్షులు విశ్వనాథ, ఎంఆర్‌పి ఎస్ పీలేరు మండల అధ్యక్షులు చరణ్ కుమార్, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, వెంకటరమణ, నాగార్జున, ఎంఇ ఎఫ్ నాయకులు చిలక కృష్ణయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మీ**

**చిన్నమండ్యం,మేజర్‌న్యూస్ :** 15వ ఆర్థిక సంఘం నిధులు సకాలంలో వినియోగించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మీ పేర్కొన్నారు. గురువారం చిన్నమండ్యం మండల ఎంపిడీఓ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీపీఓ ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామపంచాయతీకి మంజూరు అయిన నిధులు వీధి లైట్లు,కరెంట్ బిల్స్,క్లాప్ మిత్ర జీతాలు మరియు పనులకు ఖర్చు చేయాలన్నారు.మరల మార్చి నెలాఖరుకు ఇంకో ఇన్ స్టాల్మెంట్ రిలీజ్ అవుతుందన్నారు. సర్పం చుల ద్వారా ఈ నిధులను సద్వినియోగం వినియోగించుకోవాల న్నారు. అదేవిధంగా ఇంటి పన్నులు ఈ నెలాఖరుకు 90% వసూలు చేయవల సినదిగా సూచించారు.పలు అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించి,పంచా యతీల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.రామకృష్ణ, ఆర్.పి.అషరఫ్ వల్లి,ఈఓపీఆర్డీ సి.పవన్ కుమార్ పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లు హాజరయ్యారు.



# ఆడుదాం ఆంధ్ర విజేతలకు బహుమతుల ప్రధానం



విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

**కలికిరి మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలో ప్రథమ బహుమతిగా కలికిరి మండలానికి చెందిన గుట్టపాలెం గ్రామపంచా యతీ ఆటగాళ్లు కెప్టెన్ పి.శ్రీకాంత్, వైస్ కెప్టెన్ %ం%. షాతాఫ్ మరియు వారి గ్రూప్ సభ్యులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం కలికిరి నందు ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ మరియు గుట్టపాలెం సర్పంచ్ రెడ్డి వారి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చెసినట్లు పంచాయతీ సెక్రటరీ గోపి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో గుట్టపాలెంయువకులుమంచినైపుణ్యంప్రదర్శించిప్రథమస్థానం సాధించి నందుకు వారికి అభినందనలు తెలియజేశారు. యువ నాయకులు బావాజీ, మండలపరిషత్అభివృద్ధిఅధికారివారికార్యాలయ సిబ్బంది హాజరు అయ్యారు.

# సమస్యాత్మక కేంద్రాలపై దృష్టి సారించండి



సిబ్బందితో సమావేశమైన సీఐ మధు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో గురువారం సీఐ తమ్మిశెట్టి మధు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, ఏఎస్ఐలు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమస్యత్మక కేంద్రాలపై ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. సర్కిల్ పరిధిలోని సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల అధికారులతో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అంతే కాకుండా చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. రాష్ట్ర సరిహద్దులో ఉన్న చెక్ పోస్టులలో అనుమతి లేని వస్తువులు తరలిస్తే కేసులు నమోదు చేయాలని తెలిపారు.అనంతరం ఎస్ఐలతో సమీక్ష నిర్వహించారు. నేరాలు నియంత్రిం చాలని, పెండింగ్లో ఉన్న కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు తిప్పేస్వామి, రవీంద్రబాబు, వెంకటేష్, శివకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు పరీక్షల భయాన్ని విడనాడండి

**కృషి, పట్టుదల, తపన ఉన్నత శిఖరాలకు సోపానాలు – జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి**



**కడప మేజర్‌న్యూస్ :** విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడడానికి మార్కులే ప్రామా ణికం కాదు చదువుతోపాటు ఆటలు, పాటలు, మాటలు కూడా ముఖ్యమే అని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి అన్నారు, కడప నగరంలోని జయనగర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యా ర్థులతో గురువారం సమావేశమై ఆయన మాటా ్లడుతూ నేటి విద్యార్థులు రేపటి భావితర పౌరులుగా సమాజ నిర్దేశకులుగా ఉన్నత స్థానాన్ని అధిరోహిం చడానికి చదువుతోపాటు సంస్కారం మరియు ఆటలు , పాటలు, మాటలలో మంచి నైపుణ్యం పొందాలని అదేవిధంగా రానున్న పబ్లిక్ పరీక్షలలో పరీక్షల ఫోభియాను వదిలిపెట్టి మంచి మార్కుల కోసం ప్రయత్నం చేయాలని విద్యార్థులును ఉద్దేశించి తెలిపారు అదే విధంగా ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని లక్ష్య సాధన కోసం ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏది లేదని సాధించడానికి వ్యక్తి త్వాన్ని మనస్తత్వాన్ని అల వర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరో హిం చాలని ఆయన పిలుపునిచ్చారు. కుటుం బాలలో పేదరికం పోవాలన్నా సమాజ పురోగతి చెందా లన్నా విద్యా ర్థులకు సమాజంలో గౌరవం ,గుర్తింపు తగ్గాలన్న చదువే మార్గమనిచదువుకుమించిన ఆస్తి మరొకటి లేదని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలనివిద్యార్థులునుఉద్దేశించి తెలి పారు. అదే విధంగా ప్రతి విద్యార్థి చదివే క్రమంలో వారి పేదరికం సమాజాన్ని తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి ఉన్నత స్థానం చేరుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు భాగ్యవతి ఉపాధ్యాయులు రామాంజ నేయ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా టిడిపి కుటుంబానికి జగనన్న పథకాలు

- మూడు లక్షల 50 వేల రూపాయలు లబ్ధి
- మాటతప్పని మడమతిప్పని జగన్మోహన్ రెడ్డి
- ప్రతి కార్యకర్త అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- రాబోవు రోజులు మళ్లీ మనవే
- మున్సిపల్ ఇంచార్జ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి పార్టీలకు అతీతంగా టిడిపి కుటుంబానికి మూడు లక్షల 50 వేల రూపాయల జగనన్న పథకాలలో లబ్ధి పొందారని వారు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లోప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, రాబోయే రోజులు మళ్లీ మనవే అని మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, అన్నారు. బుధవారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని జయమ్మ కాలనీ వాసవి కాలనీ లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మునిసిపల్ ఇంచార్జి వై యస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫిజ్,మునిసిపల్ కమిషనర్ రమణా రెడ్డి, జే సి ఎస్ ఇన్చార్జులు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి రెండవ వార్డ్ కౌన్సిలర్ గంగా భవాని, లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వార్డులోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురి ంచి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించింది అన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు.కులం చూడం, పార్టీ చూడం, మతం చూడమని ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇచ్చిన హామీల నే కాకుండా,ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు . రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చేసుకుంటే ప్రభుత్వ పథకాలు అన్ని అందుతాయి అన్నారు. 175 కు 175 స్థానాలు గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ, రాజేష్ నాయుడు,సిద్దయ్య,సంపత్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, డేనియల్ బాబు, నగిరి గుట్ట నాగరాజు,శ్రీరాములు, సుంకుర రవి కాలనీ రవి,సచివాలయం సిబ్బంది, అధికారులు, గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

**లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి – ఆర్డీఓ వెంకటేషు**

**వేంపల్లె మేజర్ న్యూస్:** నవరత్నాలు–అర్హులందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న లేఔట్ ల్లోని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను పులివెందుల ఆర్డీఓ వెంకటేషు అందజేశారు. గురువారం స్థానిక వైఎస్ మదీనపురంలో తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తో కలిసి ఆయన లబ్ధిదారుల ఇంటివద్దకేవెళ్లిరిజిస్ట్రేషన్‌పత్రాలుఅందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు మంజూరుతో పాటు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, అయితే అందుకు సంబంధించి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్నిచేపట్టామన్నారు.అలాగేఆయాసచివాలయ పరిధిల్లో లబ్ధిదారు లకు ఈ రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తామని.. వృద్ధులు, కొందరు రాలేని పరిస్థితుల్లో ఉన్న లబ్ధిదారులకు నేరుగా వారి ఇంటి వద్దకే రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తు న్నట్లు ఆర్డీఓ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, విఆర్ఓలు, సచివాలయ ఉద్యోగులు, వార్డుసభ్యుడు ఉమర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చాలి

### అంగన్వాడి సెంటర్ల తనిఖీలో చైర్మన్- కౌన్సిలర్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చే విధంగా అంగన్వాడి సెంటర్ల నిర్వహణ జరగాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు 22వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. గురువారం ఏఎన్ఎం లు మహిళా పోలీసు మరియు వైద్య సూపర్వైజర్ల సమక్షంలో 22వ వార్డులోని చౌడమ్మ బజార్లో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్లను తనిఖీ నిర్వహించి, విద్యార్థుల వివరాలను తెలుసుకొని విద్యార్థులకు మరియు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడంలో అలసత్వం వద్దని ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చే విధంగా పనిచేసి అందరి మన్ననలు పొందాలని తెలియజేస్తూ, ఐదు సంవత్సరాలు ఉన్న చిన్నారులను ప్రతినిత్యం అంగన్వాడి సెంటర్ కు వచ్చేలా చరవచ్చుపాలని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జి సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, పురుషోత్తం డేనియల్, అంగన్వాడి సిబ్బంది మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ కృతజ్ఞత అభినందనలు

### కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త రవి కుమార్



**పులివెందుల మేజర్ న్యూస్ :** నా యొక్క ఎన్నికకు కృషి చేసినటువంటి కడప జిల్లా ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులకు, మాజి ప్రధాన కార్యదర్శులకు,మాజి కోశాధికారులకు, మాజి మండలాధ్యక్షులుకు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులకు, మండల అధ్యక్షులకు, మరియు కడప జిల్లా లోని ప్రతి ఒక్క ఆర్యవైశ్యునికి నా ధన్య వాదములు తెలియజేసుకుంటున్నాను, నా యొక్క అభ్యర్ధన మన్నించి నా యొక్క ప్రమాణస్వీకారానికి విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసినటువంటి ప్రతి ఒక్కరికి ప్రత్యేక నా ధన్య వాదములు, మీ యొక్క ఆశిస్సులతో మన మొదటి కార్యవర్గ సమావేశమును త్వరలో ప్రకటించడం జరుగుతుంది, ఎల్లవేళలా మి యొక్క సహాయ సహకారములు నాయందు ఉంటాయని కోరుకుంటూ..సదా మీ సేవలో కొత్త రవికుమార్, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, పులివెందుల

# నూతన ఉత్సవ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో గురువారం నూతన ఉత్సవ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు మొదటిరోజు ఘనంగా శాస్త్రవేత్తంగా సాంప్రదాయబద్ధంగా ఆలయ పండితులు, ఆలయ చైర్మన్ చింతకుంట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో విగ్రహ దాత ఉభయదారులచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీర రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను నాలుగు రోజులపాటు నిర్వహించబడునని మొదటిరోజు గంగపూజ గణపతి పూజ ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి అన్ని విగ్రహాలకు అభిషేకము గణపతి హెూమము నిర్వహించడ జరిగింది. ఈ ఉత్సవ విగ్రహాల దాత కీర్తిశేషులు వెన్నపూస వేమారెడ్డి భార్య శాంతమ్మ వారి కుమారులు మల్లికార్జునరెడ్డి కోడలు పవిత్ర రెడ్డి ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు రుద్ర స్వామి పూజా కార్యక్రమాలను నిర్వహించి భగవంతుని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ చింతకుంట సుధీ కర్ రెడ్డి పాలక మండల్ సభ్యులు కాంబోజి మల్లికార్జున ఆలయ ఈవో రమణ ఆలయ సిబ్బంది భక్తాది జనం తదితరులు పాల్గొన్నారు



# దివంగత మహానేత -ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కథాంశం యాత్ర 2 సినిమా రిలీజ్

### జాతరను తలపించిన యాత్ర 2 సినిమా - ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించిన వైకాపా నాయకులు - జెండా ఊపి ప్రారంభించిన చైర్మన్



ద్విచక్ర వాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న చైర్మన్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** జాతరను తలపించిన యాత్ర-2 సినిమా పులివెందుల పట్టణంలో మారుతి థియేటర్లో రిలీజ్ సందర్భంగా ముఖ్య మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ద్విచక్రవాహన ర్యాలీని వైకాపా పార్టీ నాయకులఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పులివెందుల పట్టణంలో పూలందల సర్కిల్ వరకు వెళ్లి అక్కడ నుండి మారుతి థియేటర్ వరకు చేరుకుంది. థియేటర్ వద్ద వైకాపా నాయకులు బాణాసంచా పేలుస్తూ జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కథాంశం ఆధారంగా చిత్రీకరించిన యాత్ర 2 సినిమా రిలీజ్ సందర్భంగా ఈ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలను ఈ సినిమాలో ఆయనను ఎండ కట్టడం జరిగిందన్నారు. తండ్రి కోసం ఇచ్చిన మాటకోసం పోరాడిన కొడుకు కథ ఈ యాత్ర 2 సినిమ అన్నారు. ఈ సినిమాలో కొన్ని సన్నివేశాలు కళ్ళల్లో నీళ్లు తెప్పించాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాత్రలో మమ్ముట్టి, జగన్ మోహన్ రెడ్డి పాత్రలో జీవా జీవించారన్నారు. ముఖ్యంగా నేటి యువత ఈ సినిమా తప్పకుండా చూడాలన్నారు. ఈ సినిమాకి ఇప్పటికే విశేష స్పందన లభించింది అన్నారు. 11 గంటలకు వేసిన సోకు థియేటర్లో వైకాపా నాయకులు వీలలు, కేకలతో థియేటర్ దగ్గరలో పోయింది. జై జగన్ అంటూ వైయస్సార్ అమరహే అంటూ నినాదాలు చేశారు. ముందుగా థియేటర్ ముందర , బ్యాండ్ వాయిద్యాల మధ్య జండాలు పట్టుకుని చిందులు వేస్తూ జై జగన్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లపల్లి కిషోర్, చంద్రమౌళి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, డేనియల్ బాబు, శ్రీరాములు, నాగరాజు, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, సంపత్, ఫక్రుద్దీన్ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



థియేటర్ వద్ద చిందులు వేస్తున్న వైకాపా నాయకులు

# బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడి

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అంచనాలు కొండంత ఖర్చు అంతా అంకెల గారడీగా ఉందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల పైన పన్నులు బాధడం తప్ప ఏమీ ప్రయోజనం కనపడలేదన్నారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అప్పు 11.58 లక్షలకోట్లు,మద్యం బాండ్ల మీద 16000 కోట్లు,కార్పొరేషన్ తనఖాలు 94,928 కోట్లు,డిస్కమ్ బకాయిలు 27,284 కోట్లు,కాంట్రాక్టర్ పెండింగ్ బిల్లులు 95,400 కోట్లు ఇలా వైసీపీ హయాంలో రెట్టింపు అప్పులు అయ్యాయన్నారు.బీసీ సంక్షేమం సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్లు దారి మల్లించి 30 సంక్షేమ పథకాలు రద్దు చేసిందన్నారు. హాస్పిటల్స్ లో బిల్లులు రాకుంటే ఆరోగ్య శ్రీకి బడ్జెట్లో అంతంత మాత్రమే కేటాయించారన్నారు. జగనన్న విద్యాదీ వెనల్లో 7 లక్షల విద్యార్థులకు కోతా విధించి తల్లి బిడ్డా ఎక్స్‌ప్రెస్,ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం రద్దు చేశారన్నారు. మద్యం మీద వచ్చిన ఆదాయంతో ప్రభుత్వంను నడిపిస్తూ నాశిరకం మద్యం త్రాగి రాష్ట్రంలో వేలమంది మరణించారన్నారు. రైతు భరోసా లబ్ధిదారులను సంఖ్య తగ్గించి సున్నా వడ్డీ పంటలకు 5 లక్షల నుండి 3 లక్షలకు కుదించారన్నారు. నేతన్న నేస్తంలో చేనేతలకు నూలు,రంగు ముడి సరుకులు మీద సబ్సిడీ ఎత్తేశారన్నారు. పన్నులు బాదుడు తప్ప ప్రజలకు కొత్త అంశాలు ఏమిలేవన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ కమలాపురం నియోజక వర్గం అధ్యక్షులు ఖాజా హుస్సేన్,మండల బీసీ సెల్ అధ్యక్షులు కుందేటి కృష్ణయ్య, చెన్నూరు 6వ వార్డ్ మెంబర్ కల్లూరు ఓబుల్ రెడ్డి,మైనారిటీ నాయకులు సుభాన్, మంజూరు అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి




మాట్లాడుతున్న ఎంవిఐ వినోద్ కుమార్

**నందలూరు మేజర్ న్యూస్ :** ప్రతి వాహనదారుడు తప్పని సరిగా రోడ్డు భద్రత నియ మాలుపాటించాలని రాజం పేట మోటర్ వెహికల్ ఇన్స్పె క్టర్ వినోద్ కుమార్,ఎస్సై మహ మ్మద్ జహీర్ లు తెలి పారు. జాతీయ35వ భద్రత మాసోత్సవాలసందర్భంగా గురువారం నందలూరు షాదీ ఖానాలో ఆటో డ్రైవర్లకు, సుమో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని, మద్యం సేవించి వాహ నాలు నడప రాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే పదివేల రూపాయలు జరిమానా విధిస్తామని, హైవేపై హెల్మెట్ తప్పనిసరి అని ఆటో డ్రైవర్లు ఓవర్ లోడ్ ఎక్కించుకోరాదని, లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ అన్ని పత్రాలు సక్రమంగా ఉండాలని, కొందరుఫేక్ఇన్సూరెన్స్ చేయించుకుంటున్నారని ఒరిజినల్ ఇన్సూరెన్స్ చేయించుకుంటేవాహనాలు యాక్సిడెంట్ అయినప్పుడు ఇన్సూరెన్స్ పొందవచ్చు నని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ సిబ్బంది అంజిరెడ్డి, గణేష్,హెూంగార్డ్‌బి.వి సుబ్బారెడ్డి, ఆటో డ్రైవర్లు, సుమో డ్రైవర్లు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు ప్రసాద్ బాబును కలసిన తెలుగు తమ్ముళ్లు



ప్రసాద్ బాబుని సన్మానించిన తెలుగు తమ్ముళ్లు

**రాయచోటి,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, రాజంపేట పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను గురువారం అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పీలేరు, గ్యారంపల్లి కు చెందిన తెలుగు తమ్ముళ్లు మర్యాదపూర్వకంగా కలిసి అలాగే టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ను కలిసి తమ మద్దతును ప్రకటించి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్అభ్యర్థిసుబ్రహ్మణ్యంనీఅఖండ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపడానికి జిల్లా తెలుగు తమ్ముళ్లందరూ సిద్ధంగా ఉన్నామన్నారు.

# నేషనల్ సీనియర్ త్రో బాల్ ఛాంపియన్షిప్‌కు ఆర్‌టిడి కాలేజీ విద్యార్థి ఎంపిక

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** నేషనల్ సీనియర్ త్రో బాల్ ఛాంపియన్షిప్ కు స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఎల్ తరుణేంద్ర శేఖర్ , ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అనంతపురం జిల్లాలో జనవరి నెల 27, 28 తేదీలలో జడ్పీహెచ్ఎస్ బత్తలపల్లిలో జరిగిన ఎనిమిదవ ఏపీ స్టేట్ సీనియర్స్ త్రో బాల్ ఛాంపియన్షిప్ మెన్ అండ్ ఉమెన్ 2023-24 విభాగంలో పాల్గొన్న స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల మూడవ సంవత్సరం బీఎస్సీ ఎం ఎస్ సి ఎస్,చదువుతున్నకేమల్లికార్జునరెడ్డివిజేతగానిలిచినేషనల్‌త్రో బాల్ ఛాంపియన్షిప్‌కుఎంపికయ్యారని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ఎస్‌వెంకటేశ్వర్‌రెడ్డి,అధ్యాపకులు,మల్లికార్జునరెడ్డిని అభినందించారు.



## లింగాల మండలంలో సర్వసభ్య సమావేశాలు




**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో ఎంపీడీవో ఆఫీస్ నందు లింగాల మండల సర్వసభ్య సమావేశాలు నిర్వహించారు. ఎంపీపీ అలవలపాటి రమాదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు 99% పూర్తి చేశారని రెండవసారి మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆమె అన్నారు.ఎంపీడీవో తేజోశ్న మాట్లాడుతూ మండలంలోని ప్రతి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని అలాగే లింగాల మండలాన్ని ఇంకా ముందంజలో ఉండేలా నా వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు. అలాగే ఉపాధి హామీ పెండింగ్ వర్క్ లో ఉన్న హౌసింగ్ వర్కులు పెండింగ్ ఉన్న నా దృష్టికి తెస్తే వాటిని త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామనిఆమె అన్నారు. ఉపాధి హామీలో 2024-2025 హార్టికల్చర్ సంబంధించి 5వ ఎకరాలు లోబడి ఉన్నవారు చీని, నిమ్మ, మామిడి, సపోటా, ఇంకా కొన్ని మొక్కల ప్లాంటేషన్ చేసుకోనాలనుకున్నవారు తొందరగా ఫీల్డ్ అసిస్టెంట్ ను సంప్రదించి అప్లై ఆమె అన్నారు. అలాగే ఉపాధి హామీ నూరు రోజులు పని పూర్తయిన వారి పిల్లలకు ప్రభుత్వం ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తారని ఈ అవకాశం ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తేజోశ్నా తెలిపారు.అలాగేమునగ నర్సరీ పెట్టుకోవాలనుకున్న వారు కూడా 20 సెంట్లు మునగ నర్సరీ పెట్టుకుని వాటిని పెంచి ఎవరికైనా ఫ్రీగా ఇచ్చిన దీనికి సంబంధించి 25000 రూపాయలు ఇస్తారని ఎవరైనా ఉత్సాహంగా ఉన్న రైతులు దీనిని కూడా అప్లై చేసుకోవచ్చు అని ఆమె అన్నారు.డిప్యూటీ తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి మాట్లాడుతూ లింగాల మండలంలోని బి కే టి భూములు 12 సంవత్సరాలు పైబడి ఉన్నవారు ఫ్రీ ఓల్డర్ అంటారు ఈ భూములను గత కాలం ముందు డీకేటి భూములు అమ్ముకోకూడదని ప్రచారం జరిగింది కానీ ఆ భూములు ఇప్పుడు అమ్మవచ్చు కొనవచ్చు ఈ అవకాశం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. అలాగే లింగాల మండలానికి సంబ ంధించి డికెటి పట్టాలుఇచ్చామనిఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలోమండలంలోనిఅధికారులు, ప్రజా ప్రతినిధులు,అసిస్టెంట్ఆఫీసర్‌లోకేష్, వైసిపి నాయకులు మల్లికార్జున్ రెడ్డి, మలికేశవరెడ్డి, జగన్మోహన్ రెడ్డి,కర్ణ రమేష్ రెడ్డి, లింగాల గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు,సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విధానాల పట్ల ఆకర్షితులవుతున్న మహిళలు

– ఆ పార్టీ నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ విధానాల పట్ల మహిళలు,యువత ఆకర్షితులవు తున్నారని మదనపల్లె నియోజకవర్గం నాయకులు యస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు.బుధవారం మదనపల్లి పట్టణం,ఎస్బిఐ కాలనికి చెందిన ప్రభావతి ఆధ్వర్యంలో ఉమ,వసంత, జయమ్మ, నిర్మల, కవిత, యశోద, సోనియ,రోజ మరి కొంత మంది స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిం చారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలం భిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగు చెందిన మహిళలు కాంగ్రెస్ పార్టీ వైపు రావడం జరుగుతోందని చెప్పారు. అలాగే కాంగ్రెస్ పార్టీలోకి వై.ఎస్. షర్మిలమ్మ రాకతో పార్టీకి నూతన జవసత్వాలు నింపడం జరిగిందనిగుర్తుచేశారు. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకిపూర్వ వైభవం వస్తుందనడంతో అతిశయోక్తి లేదన్నారు.పేదలపార్టీకాంగ్రెస్‌పార్టీ అన్నారు .కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అవలం బిస్తున్న విధా నాలను ఎండగట్టడంజరుగుతుందనిచెప్పారు. పార్టీ మండలఅధ్యక్షులువై.సురేం ద్రరెడ్డి, జిల్లాసోషల్ మీడియాచైర్మన్ మహమ్మద్ రఫీ, ఎస్సీ సెల్‌జిల్లా ఉపాధ్యక్షులుఈ.రవీంద్ర,పట్టణ మహిళా అధ్యక్షురాలుఈశ్వరమ్మ,పట్టణప్రధానకార్యదర్శి మ హమ్మద్‌అలీ,బయ్యారెడ్డి,అమిర్‌జాన్‌లు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ప్రొసీడింగ్ ఆర్డర్ రద్దుకు చొరవ చూపండి

– ప్రిన్సిపాల్ ఆనంద రెడ్డికి పూర్వ విద్యార్థుల వినతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని చారిత్రాత్మక ప్రభుత్వ బి.టి డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న సిబ్బంది జీతాల కొరకు ఉన్నత విద్యాశాఖ అధికారులు ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఉత్తర్వులు రద్దు చేయాలని ఆ కళాశాల పూర్వ విద్యార్థులు డిమాండ్ చేశారు.అనర్హులను తొలగి ంచి అర్హులైన వారి పేర్లతో కూడిన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని కోరుతూ ప్రిన్సిపాల్ ఆనంద్ రెడ్డికి గురువారం పూర్వ విద్యార్థులు, ఏ.ఐ.ఎస్.ఎఫ్, టి.ఎన్.ఎస్.ఎఫ్,రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ, బహుజనయువసేన, సిపిఐ, కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బి.టి.కళాశాలను స్వాదీనం చేసుకున్న జి.ఓలో అక్రమాలు,అవినీతి జరిగాయని ప్రభుత్వమే నాలుగు విచారణ కమిటీలను నియమిస్తే ఏ ఒక్క కమిటీ నివేదికలు పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నేరుగా అక్రమ మార్గంలో వచ్చిన కొంతమంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి జీతాలను విడుదల చేయిం చాలని ఫిబ్రవరి 06, 2024వ తేదీన ఉన్నత అధికారులు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది.ఇచ్చిన ప్రొసీడింగ్స్ అక్రమమని నిజమైన అర్హులైన వారి పేర్లను జి.ఓలో పొందుపరిచి ప్రభుత్వం వేసిన కమిటీల నివేదికలు బహిర్గతం చేసి ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం లేని వారి పేర్లను జి.ఓలో తొలగించాలని వెంటనే ప్రొసీడింగ్స్ రద్దు చేసి కళాశాలలో నిబంధనల ప్రకారం ఎవరైతే అర్హులు ఉన్నారో వారికి కొత్తగా ప్రొసీడింగ్స్ ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళనలుచేస్తామనిహెచ్చరించారు. ఈ సమస్యను ఆర్.జె.డి.,ఉన్నత విద్యాశాఖ,రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరి స్పందించి తగుచర్యలుతీసు కోవాలని లేని పక్షంలో చట్టప రంగా న్యాయ పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మురళి,పునీత్,ఉత్తన్న,ప్రభాకర్,సురేష్ యాదవ్, కిరణ్ కుమార్, గంగరాజు, మాధవ్, నరసింహ, శివ,హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన నరేంద్ర మోడీ పాలనలో బలీయమైన శక్తిగా భారత్

– బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రపంచ దేశాలలో భారతదేశం బలీయమైన శక్తిగా ఎదుగుతోందని,త్వరలో ఏపీలో జరుగబోవు ఎన్నికల్లో ఫలితాలను శాసిస్తుందని బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ పేర్కొన్నారు.గురువారం మదనపల్లె పట్టణం, సొసైటీ కాలనీలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి అవతరించిందన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ఐఐటి,ఐఐఎం జాతీయ సంస్థలను మంజూరు చేసిన ఘనత బిజెపీదేన న్నారు.గ్రామీణ సడక్ యోజన,ప్రధానమంత్రి ఆవాస్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి తదితర పథకాలను అమల చేసి ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతు న్నామన్నారు. ముద్ర రుణాలను రూ.1 లక్ష నుండి రూ.10 లక్షల వరకు అందజేసి ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయాలు అధ్వానంగా తయారయ్యాయని,అధికార వైకాపా,ప్రతిపక్ష టీడీపీ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోంటూ రాష్ట్ర అభివృద్ధినిగాలికివదిలేశాన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నివర్గాల ప్రజలను మోసం చేశారన్నారు.నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాలలో ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనంచేశారన్నారు.బిజెపిఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరిఆధ్వర్యంలో త్వరలో జరగబోయే ఎన్నికలకు బిజెపి సమాయత్తమవుతోందని ఆయన స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలోబిజెపినాయకులు వినోద్ యాదవ్,నవనీత్‌రెడ్డి,మాదాసిలోకేష్, సూర్య ప్రకాష్‌రెడ్డి,శ్రీనివాస్,ప్రేమ్‌చంద్,వీరకుమార్ నాయుడు, ఆకులకృష్ణమూర్తి,భగవాన్,జర్మన్ రాజు, వసంత కుమార్,బండిఆనంద్,పూలనాగరాజు, బండిభాను ప్రకాష్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 37వ వార్డులో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలో శ్రీరామ్ నగర్ 37 వ వార్డు స్థానిక టిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిన ఇంచార్జి ప్రవీణ్ రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి , అక్క హరిత రెడ్డి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో 37 వార్డ్ పొట్టి వాటి గంగాధర్,పొట్టిపాటి రాజేంద్రప్రసాద్‌పొట్టిపాటి రామకృష్ణ,పొట్టిపాటి రామచంద్ర,పొట్టిపాటి రామ్ గంగాధర్,పొట్టి పాటి నీలాదర్,కృష్ణా రెడ్డి, పొట్టిపాటి సునీత,పొట్టిపాటిహరిప్రియ,గంజికుంట ఆంజనేయులు,పొట్టిపాటి రాజా38వ వార్డు సునీల్ కుమార్35 వార్డ్ సబ్బు,,41 వార్డ్ ఇంచార్జి శూలం శివప్రసాద్, శూలంలక్ష్మీదేవి,మధుబాబుదేవాంగరాష్ట్రకమిటీసభ్యులు, ఉమ్మడి నాగవేణి, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ద్వారకా నగర్ కిట్టు ,గంగాసుధాకర్‌యాదవ్,ఆచార్లకాలనీమార్తలప్రతాపరెడ్డి,హొటల్ మధు, టిడిపినాయకులుకార్యకర్తలునందమూరిఅభిమానులుపాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా సమావేశం



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గ భారతీయ జనతా యువమోర్చా సమావేశం బి కొత్తకోటలో రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.తంబళ్లపల్లి నియోజకవర్గ బీజేవైఎం జిల్లా నాయకులు గణ స్వాగతం పలికారు.కార్యక్రమంలో రాబోవు ఎన్నికల గురించిబీజేవైఎంరాష్ట్రఅధ్యక్షుడుమిట్టా వంశీకృష్ణ ప్రసంగించారు. అనంతరం ములకలచెరువు బీజేవైఎం మండల ప్రెసిడెంట్‌గా కొండకిందవడ్డిపల్లికి చెందినసాయికుమార్‌నిప్రకటించారు.కార్యక్రమంలోబిజెపిసీనియర్ నాయకులు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వినోద్ యాదవ్ ఉపాధ్యక్షుడు భాను ప్రకాష్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నాగేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పక వినియోగించుకోవాలి

నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి ఓటుహక్కును వినియోగించుకోవాలని మదనపల్లి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ కోరారు.గురువారం నాదెళ్ల అరుణ్ తేజ ఆధ్వర్యంలో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల నందు మన ఓటు మన భవిష్యత్తు అని మైఫస్ట్ ఓటు ఫర్ సీబీయన్ అనే ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా అరుణ్ తేజ మాట్లాడుతూ రానున్న రెండు నెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొత్తగా ఓటు హక్కు పొందిన విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఓటును టిడిపికి వేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల,యువత భవి ష్యత్తు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. కావున ఓటు హక్కు ద్వారానే వారి భవిష్యత్తుకు బాటలు వేసుకో వాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రమేష్,ప్రణయ్ రాయల్, గండికోట గణేష్,విజయమ్మ,ఉష,సిద్ధు,తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన యువ పారిశ్రామికవేత్త మద్దెల వెంకటసుబ్బయ్య



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గానకి చెందిన ప్రముఖ యువ పారిశ్రామికవేత్త, దళిత సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు మద్దెల వెంకటసుబ్బయ్య జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఆయన మంగళగిరి పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా మద్దెల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నాకు అవకాశం ఇస్తే రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని వెంకటసుబ్బయ్య పవన్ కళ్యాణ్ తో అన్నారు.ఆయన సానుకూలంగా స్పందించి, పరిశీలిస్తానన్న జనసేనాని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని తెలిపారు. వెంకట సుబ్బయ్య రైల్వేకోడూరు నియోజక వర్గం పెనగలూరు మండలంకొండూరు పంచాయతీ తిరుణంపల్లి నివాసి ఉమ్మడి కడప జిల్లా దళిత సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు మద్దెల వెంకట సుబ్బయ్య జనసేన పార్టీ ఆశయాలకు ,సిద్ధాం తాలకు ఆకర్షితులైన నేను పార్టీలో చేరాలని ఎప్పటినుంచో అనుకుంటున్నానని అన్నారు. జనసేప పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పార్టీ యొక్కసిద్ధాంతాలనుఆశయాలను పార్టీ యొక్క ఆవశ్యకతను ప్రజల ముందుకు తీసుకెళ్లి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పార్టీ కోసం పని చేస్తానని, అంతేకాకుండా రానున్న ఎన్నికల్లో రైల్వే కోడూరు నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థిగా నాకు అవకాశం ఇవ్వాలని పవన్ కళ్యాణ్ ని కోరడం జరిగిందని, ఈ విషయం పైన హామీ ఇచ్చి భరోసానింపారు అని పవన్ కళ్యాణ్ చెప్పినట్లు మద్దెల వెంకటసుబ్బయ్య తెలియజేశారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైమ్,
రామసముద్రం,
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## యాత్ర సినిమా విజయవంతం కావాలని కేక్ కటింగ్ చేసిన మున్సిపల్ చైర్మన్...



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలో కేజీఎన్ సినిమా థియేటర్ నందు మున్సిపల్‌చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సివిల్ సప్లై కార్పొరేషన్‌డైరెక్టర్ సుందర్ రాంరెడ్డి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి యాత్ర 2 సినిమాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జీవిత ఇతివృత్తాలను చక్కగా చూపించారని ప్రజలు మరోసారి వాళ్లను గుర్తు చేసుకునే విధంగా సన్నివేశాలు ఉన్నాయని స్థానిక ప్రజలు ఈ సినిమాను మంచి చెడులను ఆల కించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ము న్సిపల్ వైస్ చైర్మన్ ఎర్ర గొల్ల గోపాలస్వామి వైయస్సార్సీపి పార్టీ జిల్లా కార్యదర్శి ఈగ యద్దారెడ్డి,ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ్ఆంధ్రకార్పొరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు,వైసిపి విభజన విభాగము జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ నీటి సంఘం అధ్యక్షుడు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు సింగసాని శివయ్య, కౌన్సిలర్లు భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, మౌలాలి, వార్డు కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చెన్నుపల్లె పంచాయతీలో తెలుగుదేశం అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆదేశాలతో యువనేత రితేష్ రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జరోషన్నతో పాటు ఇంటింటికి కరపత్రాలు పంచుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో బద్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంతుల్లా , మండల పార్టీ అధ్యక్షులువెంకటరామిరెడ్డి,భద్రయ్య నాగేశ్వరరావు దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి , ఈశ్వరరెడ్డి ,రామా ంజనేయ రెడ్డి సోమిరెడ్డి ,దానం పెద్దరోశయ్య ,రవి రమణయ్య చిన్న సత్యంగారు, పెద్దసత్యంరోశి రెడ్డి ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేయండి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజకవర్గంలో అనేక సంక్షేమ ప్రవేశపెట్టి చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ప్రజలు వైసిపికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు గురువారంసాయంత్రం జమ్మలమడుగు టౌన్ పరిధిలోని 14వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమైన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఈ సంద ర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి పను లను వివరిస్తూ, ప్రజలు సమస్యలను తెలుసుకుంటూ మరొకసారి జగనన్నను ముఖ్య మంత్రి గెలిపించుకోవలసిన భాద్యత మన అందరిదే అని తెలియచేశారు. అలాగే నన్ను ఎమ్మెల్యేగా గెలిపిం చాలని మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు ఈ నాలుగున్నర సంవత్సరంలో ప్రజలకు పేద బడుగువర్గాల కోసంఅనేక సంక్షేమలు ప్రవేశపెట్ట డం జరిగిందనిఅన్నారుచేనేతలకుఆటోకార్మి కులకు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే విధంగా ప్రభు త్వం ఆదు కుంటుందనితెలిపారుఈ కార్యక్ర మం లోవైసీపీ నాయకులు బడిగింజలచంద్రమౌళి చం ద్రారెడ్డి వైసీపీనాయకులు తదితరులు పాల్గొన్నారు


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## అంకెల గారడీని తలపిస్తున్న ఏపీ బడ్జెట్

– మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఎద్దేవా

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బుగ్గన బడ్జెట్ అంతా అంకెలగారడీనేనని,యాత్ర – 2 సినిమా చూపించాలని జీవో తీసుకురావడంపై మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మండిపడ్డారు.గురువారం మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఏపీని అప్పుల ఊబిలోకి కూరుకుపోయేలా దిగజార్చిందని నిప్పులు చెరిగారు.ప్రతి ఒక్క రంగాన్ని తాకట్టు పెట్టి అప్పులు చేయటంపై మండిపడ్డారు.బుగ్గన బడ్జెటులో అంతా అంకెల గారడీనేనని విమర్శించారు.అదేవిధంగా యాత్ర – 2 సినిమాపై ప్రభుత్వం కొత్తగా జీవో తీసుకువచ్చి ప్రభుత్వ ఉద్యోగులకు హాఫ్ డే సెలవు ప్రకటించి తప్ప కుండా సినిమా చూడాలని,సినిమాకి వాలంటీర్లు కనీసం 10 మంది జనాన్ని తీసుకురావాలనటం,ఐఏఎస్ అధికారులను సినిమా చూపించండంటూ జీవో పంపడం ఏమిటని వ్యవస్థ ఎటుపోతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జోళపాలెం భవాని ప్రసాద్,ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణ రెడ్డి,పొలిటికల్ మేనేజర్ కత్తి లక్ష్మన్న,మేకల రెడ్డి శేఖర్,మాకినేని చంద్రశేఖర్, బొమ్మిశెట్టి పురుషోత్తం, కాశీ శ్రీరామ్,పసుపులేటి శ్రీనివాసులు,ప్రకాష్ నాయుడు,సుబ్రమణ్యం రెడ్డి, ఎం.వీ.రమణ, నిస్సార్ ,రెడ్డి శేఖర్,రామకృష్ణ ,గణేష్, సిద్దులు,మేస్త్రీ శీన, బాబు నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం విజయవంతం చేద్దాం



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల సమీపంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు కొండ కింద మదాతంబావి వద్ద అన్నదాన కమిటీ ద్వారాజరిగేఅన్నదానం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మల్లికార్జున స్వామి అన్నదాన కమిటీ చైర్మన్ రమణారెడ్డి తెలిపారు. గురువారంవిద్యుత్‌కార్యాలయంవద్దజరిగినఅన్నదాన కమిటీ సభ్యుల సమావేశంలో అన్నదాననిర్వహణపై సభ్యులు పలు సలహాలు, సూచనలు చేశారు. అన్నదాన కార్యక్రమానికిసభ్యులు తమ పూర్తి సహకారం అందించాలని చైర్మన్ కోరారు. కార్యక్రమంలోమండలములోనిఅన్నదానకమిటీసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వికాస్ విహార్ దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదానం



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని రామేశ్వరం లో ఉన్న ఉన్న వికాస్ విహార్ దివ్యాంగుల ఆశ్రమంలోని దివ్యాంగులకు రామ తులసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. రామ తులసి పౌండేషన్ ఏర్పాటు చేసి పేదవారికి తమ వంతు సహాయం చేస్తున్నామని, పేదవారికి తమ వంతు సహాయంగా సేవలను తీస్తున్నామని మానవసేవే మాధవ సేవగా భావించి మాతృమూర్తి మదర్ తెరిసాను నిదర్శంగా తీసుకొని తాము చేస్తున్న ఈ కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధి కారి పద్మావతి సేవా ప్రతినిధి సరస్వతి, జాయింట్ సెక్రెటరీ నీలమ్మ, సభ్యులు మస్తానమ్మ వికాస్ విహారి అధ్యక్షురాలు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు జూదరుల అరెస్టు

**కలికిరి మేజర్ న్యూస్ :** 6 మంది జూదర్లను అరెస్టు చేసినట్లు కలికిరి సిఐ మోహన్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు కలికిరి మండలము, మర్రికుంటపల్లి గ్రామము, గజ్జలవారిపల్లికి పడమర దిక్కున గల చింత చెట్టు క్రింద, పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారము మేరకు తన సిబ్బందితో ఏఎస్ఐమధుసూదనచారి, హెచ్ సి రాజేంద్ర ప్రసాద్, పీసీ లు రాజా, జిలానీ, మునిరత్నం, వెంకటశిద్దులు, హెూం గార్డు రామాంజులుతో కలిసి దాడి జరిపిఅరెస్టుచేసి,వారి వద్ద నుండి 5,300 రూపాయలు స్వాదీనము చేసుకొని, కేసునమోదుచేసినట్లుకలికిరిఅప్‌గ్రేడ్‌పోలీస్ స్టేషన్ సిఐ మోహన్ తెలిపినారు.

## 9వ తరగతి హిందీ బుక్ అక్షరాలు సైజు పెంచాలని ఎస్ఎల్టీఏ నాయకుల వినతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** 9వ తరగతి హిందీ బుక్ అక్షరాలు సైజు పెంచాలని రాష్ట్ర భాషోపాధ్యాయసంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య కోరారు. గురువారం పాఠ్యపుస్తకాల రాష్ట్ర ముద్రణాధికారి రవీంద్రనాథ్ రెడ్డిని కలిసిన వారు ఈ విషయమై కోరారు. వచ్చే విద్యా సంవత్సరం కొన్ని టెస్ట్ బుక్ ల యొక్క నాణ్యత మరింత పెంచాలని, ముఖ్యంగా గత సంవత్సరం 9వ తరగతి హిందీ టెక్స్ట్ బుక్ చిన్న అక్షరాలతోనూ బుక్ మరి చిన్న పరిమాణంలో ప్రింట్ చేయడంతో పాటు పిల్లల స్థాయికి మించి కఠిన పదజాలంతో టెక్స్ట్ బుక్ రూపకల్పన చేయడం జరిగిందని, దీని వల్ల పాఠ్యంశ బోధనలో హిందీ ఉపాధ్యాయులు కొంత అసౌకర్యానికి గురయ్యారని వివరించారు. కావున ఈ సంవత్సరం ఆ లోపాలను అన్నిటిని సరిదిద్ది గత సంవత్సరం లాగే పాఠశాల పునః ప్రారంభానికి ముందేరాష్ట్రం లోని అన్ని పాఠశాలకు అందజేయాలని కోరారు. ఈ విషయమైఆయన పైన తెలిపిన విధంగా అన్నిటికీ సానుకూలంగా స్పందించి తప్పక అందిస్తామని అన్నారని పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలు బయటపడకూడదనే పదవీ విరమణ ఉపాధ్యాయుల కొనసాగింపు

– ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విద్యావ్యవస్థలో ఏర్పడిన లోపాలను కప్పిపుచ్చుకునేందుకే పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను బోధన కోసం కొనసాగిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రకటించినట్లు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయకపోవడం వల్లనే ఈ సమస్య తలెత్తిందన్నారు. అంతేకాకుండా పదవీ విరమణ చేసిన వారికి ఆర్థిక బకాయిలు ఇవ్వాల్సి వస్తుందని ప్రభుత్వం వారిని కొనసాగిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఇదివరకే పదవీ విరమణ వయసు రెండు సంవత్సరాలు పెంచడం వల్ల వారు ప్రభుత్వం పెట్టే ఒత్తిళ్లను తట్టుకోలేక పోతున్నారని, పలువురు గుండెపోటుతో చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు మరికొన్ని నెలలు పెంచడం వల్ల వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. సాఫీగా సాగుతున్న విద్యావ్యవస్థను ఒక ప్రయోగశాలగా చేసి రకరకాల నష్టం కలిగించే విధానాలను తీసుకు రావడం వల్ల రాష్ట్రంలో విద్యారంగం కుదేలయిందన్నారు.

## రాబోయే వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక రూపొందించండి

జగనన్న ఇండ్ల నిర్మాణాలలో ప్రగతి సాధించాలి – సచివాలయాలలో జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ – ఎంఎస్ఎంఈ లను ప్రోత్సహించడంలో భాగంగా కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయాలి

ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలి – రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి





**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం విజయవాడ నుంచి రెవెన్యూ సేవలు, రీసర్వే మూడవ దశ, ఇనామ్ అసైన్డ్ భూములు, ఎంఎస్ఎంఈ ల క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం, నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పన తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాబోయే వేసవి దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేలా తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. జగనన్న లేఅవుట్ కాలనీలలో ఇండ్ల నిర్మాణాల ప్రగతిపై హౌసింగ్ పీడి తో సమీక్షించారు. గత సంవత్సరం జూన్ జూలై మాసాలలో అడ్వాన్స్ పేమెంట్లు తీసుకున్న లబ్ధిదారులతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ కార్యదర్శులు వాలంటీర్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రస్తుత దశ నుంచి తదుపరి దశకు ఇండ్ల నిర్మాణాన్ని తీసుకువెళ్లాలన్నారు. అలాగే ఇంకను ప్రారంభం కానీ ఇళ్ళు,బిబిఎల్ దశలో ఉన్న వాటిని బిఎల్ స్థాయికి తీసుకురావాలని ఇందుకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తగిన ఆదేశాలు జారీ చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంఎస్ఎంఈ లను ప్రోత్సహించడంలో భాగంగా కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఎందుకు తగిన ప్రతిపాదన రూపొందించాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అంశంలో భాగంగా చుక్కల భూములు, ఇనాం భూములను మార్గదర్శకాల మేరకు పరిష్కరించాలన్నారు. కరువు ఉన్న మండలాలలో ఉపాధి హామీ పనులు ఎక్కువగా కల్పించేలా దృష్టి సారించాలని డ్వామా పిడికి సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పటిష్టంగా నిర్వహించాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో హద్దురాళ్ళు నాటే లక్ష్యాలను సాధించాలన్నారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు కనీస సౌకర్యాలు ఉండాలని... ముఖ్యంగా ర్యాంపు, మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలు అమలులో లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్బంధాలతో పోరాటాలు ఆగవు – ఆశాలు ధర్నా

– ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించండి అంటే అరెస్టులు సిగ్గుచేటు – సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



**మదనపల్లె మేజర్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు ఛలో విజయవాడ ధర్నా కార్యక్రమానికి రాకుండా ఎక్కడికక్కడ జిల్లాల్లో నోటీసులిచ్చి అరెస్టు చేయడాన్ని సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివా సులు ఖండించారు. సమస్యలు పరిష్కరించాలని కోరిన ఆశా వర్కర్లను ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడం సిగ్గు చేటన్నారు. సమస్యలు చెప్పుకుందామని విజయ వాడ బయలుదేరిన ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహిం చారు. ముందుగా గాంధీ విగ్రహం ముందు నిరసన చేసి వినతి పత్రం అందించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘీ ుభావాన్ని తెలిపిన సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ వైద్య, కుటుంబ ఆరోగ్య శాఖ అదికారులు చర్చలకు రావాలని పిలిచి, అనంతరం రాత్రి 7:30 గంటలకు యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మిని అరెస్టు చేయడం, రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరికి అద్దం పడుతోందని అన్నారు. ఆశా వర్కర్లు కనీస వేతనం, సెలవులు, మెటర్నటీ లీవులు, రిటైర్మెర్ బెనిఫిట్స్, పనిభారం తగ్గించాలని తదితర కోర్కెలతో గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారని, ప్రశాంతంగా ధర్నాకు వస్తున్న ఉద్యోగుల కోర్కెలు పరిష్కరించకుండా వారిని పోలీసులు అరెస్టుచేసి శాంతిభద్రతల సమస్యగా చేయడం సరైంది కాదని హితవు పలికారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ నాయకులను పిలిచి చర్చించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సవిత మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ ని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, ఇతర సౌకరక్యాలను కల్పించాలని దీర్ఘ కాలంగా పని చేస్తున్న ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు చెల్లించాలని, సంబంధం లేని పనులు చేయించరాదని కోరారు. 60 సంవత్సరాలు వయస్సు వచ్చేవరకు పనిచేయించుకొని ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించకుండానే తొలగించటం సరైంది కాదని విమర్శించారు. 62 సంవత్సరాల రిటైర్మెంట్ జిఓ వర్తింప చెయ్యాలి, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు అనారోగ్యంతో చాలా మంది ఆశా వర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నారని, ప్రభుత్వం ఆశా వర్కర్స్కు గ్రూప్ ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో రఫిక్ అహ్మద్ కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలోఆశాకార్యకర్తల సంఘం నాయకులు రామామణి, వసంతమ్మ, సుజాత, మంజుల, మల్లీశ్వరి, విమల, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తిమ్మిరెడ్డి కృష్ణారెడ్డి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తిమ్మిరెడ్డి కృష్ణారెడ్డి 83 గురువారం అనారోగ్యంతో చౌటపల్లిలో మృతి చెందాడు.మృతుడు కృష్ణారెడ్డి 1983 నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ ఎన్నో పదవులు అలంకరించారు.మాజీ మంత్రి ఆర్ రాజగోపాల్ రెడ్డి కుటుంబానికి మంచి ఆత్మ మిత్రుడు ఈయన నాలుగు పర్యాయాలు అనంతపురం చౌటుపల్లి ఉమ్మడి పంచాయతీకి సర్పంచ్ గా కొనసాగారు.రాజగోపాల్ రెడ్డి తనయుడు మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి హయాంలో నాలుగు పర్యాయాలు గంగమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ గా కొనసాగారు. ఎన్టీరామారావు హయాంలో నుంచి తేదేపా పార్టీ గొప్ప నాయకుడిగా కొనసాగారు.చంద్రబాబు నాయుడు హయాంలో ఎన్నో పదవులు అలంకరించారు ఈయన కుమారుడు ఉమాపతి రెడ్డి మండల ఎంపీపీగా కొనసాగారు. వీరి కుటుంబం ఎప్పటికీ తెలుగుదేశం పార్టీలో ఉంటూ మండల టిడిపి కార్యకర్తలకు అండగా ఉండేవారు.ఈయన మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సుగువాసి పాలకొండ రాయుడు, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ మాధవి లత రెడ్డి, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు ,జడ్పీటీసీలు, మండల టిడిపి కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.



మృతుడు తిమ్మిరెడ్డి కృష్ణారెడ్డి ఫైల్ ఫోటో

# రాష్ట్ర అభివృద్ధికి నోచుకోని అసెంబ్లీ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్న సిపిఎం



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్** : రాష్ట్ర బడ్జెట్లోఅభివృద్ధి, సామాజిక అభివృద్ధి, రాజధాని నిర్మాణం విస్మరించారని సిపిఎం పట్టణ కార్యదర్శి గోపాలదాస్.ఏసుదాసు స్థానిక ఎన్జీవో లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం కేంద్రం నుంచి ప్రత్యేక హొదా కోసం కేంద్ర మెడలు ఉంచుతానని చెప్పిన ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఐదేళ్లలో ఏనాడైనా ఒకే హొదా గురించి మాట్లాడకుండా అసెంబ్లీ సమావేశాలలో ప్రత్యేక హొదా చర్చించ కపోవడం దారణమని అన్నారు ప్రత్యేక హొదా రాజధాని నిర్మాణం వంటి ముఖ్యాంశాలపై బడ్జెట్ ప్రసంగం మౌనముద్ర వహించడం తగదని పోలవరం ప్రాజెక్టు గురించి పేర్కొన్నప్పటికీ సర్వస్వం కోల్పోతున్న నిర్వాహ స్థితుల గురించి ఒక పదం కూడా లేకపోవడం ఈ ప్రభుత్వం నిర్వాసితులపట్ల గిరిజనులపట్ల ఇంతకక్షపూరి తంగా ఉందో అర్థమవుతుందని తెలిపారు. అంతేకాక అంగ న్వాడి, మునిసిపల్, సర్వ శిక్ష అభియాన్, ఉద్యోగుల సమ్మెలు చేసిన వారి డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పి కనీసం ఇప్పుడు ఆ డిమాండ్లపై స్పందన లేదు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో కలిశామని వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రసంగం ఒక నిదర్శనం అన్నారు. కేంద్ర సహకారంతో మిగిలిన సమస్య లను త్వరలో పరిష్కరించి లభించబోతుందని చెప్పడం రానున్న రోజుల్లో బిజెపితో వైసిపి చట్టా పట్టాలు వేసుకొని వెళ్తుందని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ కారణంగానే ప్రత్యేక హొదా విషయంలోనూ రాష్ట్రానికి కీలకమైన పోలవరం నిధులు అలాగే విశాఖ ఉక్కు, రైల్వే జోన్, కడప ఉక్కు వంటి విషయంలోనూ అదే వైఖరి అవలంబించడం రాబోతున్న రోజుల్లోనూ అదే కొనసాగుతుందని అర్థమవుతుందని పేర్కొన్నారు. భూములపై రీసర్వే పేరిటఎవరికో బల్లాయింపు చేస్తున్నారని రైతులు ఒకవైపు గగోలు పెడుతున్నారని ల్యాండ్ టైటరింగ్ యాక్ట్ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని న్యాయ వాదులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా కూడా ఆర్థిక శాఖ మంత్రి ఈ ల్యాండ్ టైటాలింగ్ ఎలక్ట్రాని ఘనంగా చెప్పుకోవడం సిగ్గుచేటట్టు విమర్శించారు రాష్ట్రం లో తలసరి విద్యుత్ వినియోగం 2019-20లో 1203 యూనిట్లు ఉందని 2023 డిసెంబర్ నాటికి 14 యూనిట్లకు పెరిగిందని గొప్పలు చెప్పినటువంటి ఈ ఆర్థిక మంత్రి ఈ కాలంలో విద్యుత్ ఛార్జీలను ఎంతలా పెంచిందని ట్రూఅప్, ఎఫ్ టి పి సి ఏ పేరిట దొంగ దెబ్బ ఎలా తీసింది ఒక ముక్క చెప్పకపోవడం దారుణం అని తెలిపారు ఆదాయాన్ని పౌర్ణమి సఖి ద్వారా చేసుకున్నటువంటి ఒప్పందాన్ని గొప్పగా చెప్పుకొని ఈ రాష్ట్రంలో అన్ని రోజులను దాదాపు అందుబాటులో ఉండే సోలార్ పవర్ ని గ్రూప్ టాప్ ద్వారా టాప్ చేసుకోగలిగిన అవకాశాన్ని వినియోగించలేకపోతున్నాం అన్నటువంటి ఒక మాట కూడా ప్రస్తావించలేదని తెలిపారు ఈ ఐదేళ్ల కాలంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ఇంత నిర్లక్ష్యంగా ఉందో స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుపై, విద్యుత్ చార్జీలు,ఇంటిపన్నులు, చెత్త పనులు తగ్గింపు ప్రస్తావన లేదు. టిట్కో ఇల్లు, జగనన్న నగరాల పంపిణీ సమాచారం లేదు.రాష్ట్రానికి ప్రత్యేక హొదాపై మౌనముద్ర వహించారు. కేవలం రాజకీయ స్వలాభం కోసం ప్రజలను వాడుకుంటున్నాడుతప్పరాష్ట్రానికి కావలసినటు వంటి అభివృద్ధి ఎక్కడ చేశాడో పూర్తి స్థాయిలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అబ్రహం,ప్రభాకర్, రాజు ,రవి రావు పాల్గొన్నారు

# అనాధవృద్ధులకు అన్నదానం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక అనాధశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. గురువారం నందిమండలం గ్రామానికి చెందిన డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ దయాన ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా రాజీవ్ నగర్ కాలనీలోని మథర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ వివాహ వార్షికోత్సవాన్ని అనాధవృద్ధుల మధ్య నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే అనాధ పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, వారికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జయకర్, రాజాచందు, ప్రసన్న, ప్రదీప్, మణి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గుడిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష 2 క్యాంపు ను సద్వినియం చేసుకోండి : డాక్టర్ సురేష్ బాబు



పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్ రోషిణి (ఫైల్ ఫోటో)

**దువ్వూరు, మేజర్‌న్యూస్** : మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో నేడుజగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రాథమిక వైద్యాధికారిసురేష్‌బాబుపేర్కొన్నారు.గురువారంస్థానికప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందుడాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ నేడు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకుగుడిపాడుగ్రామంలోనిజిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాల నందుఉదయం9 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరో గ్య సురక్ష 2 క్యాంపు జరుగునని డాక్టర్ తెలిపారు. ఈ క్యాంపుకు కడప రిమ్స్ హాస్పిటల్ నుంచి జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్లుహాజ రవుతారని డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. కావున గుడిపాడు సచివాలయ పరిధిలోని గ్రామాలప్రజలుఈ క్యాంపును సద్వినియం చేసుకోవాలని ఆయన సూచించారు.

# చాట్ల సుబ్బయ్య మృతి అత్యంత బాధాకరం

వీరి తండ్రి కీ.శే.చాట్ల ఓబయ్య కాలం నుండి రెడ్యం కుటుంబంతోనే - చాట్ల సుబ్బయ్య మృతికి రెడ్యం సోదరులు సంతాపం



**మైదుకూరు మేజర్‌న్యూస్** : మైదుకూరు నియోజక వర్గం లోనిఖాజీపేట మండ లం, దుంపలగట్టు పంచాయతీ, దుం పలగట్టు దళిత వాడకు చెందిన రెడ్యం కుటుంబం ఆప్తుడు చాట్ల సుబ్బయ్య మృతి అత్యంత బాధాకరం, దురదృష్టకరం అని ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు ఆవేదన వ్యక్త పరిచారు. చాట్ల సుబ్బయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందడంతో రెడ్యం సోదరులు సుబ్బయ్య స్వగ్రామం దుంపలగట్టు దళిత వాడ లోని వారి స్వగృహంలో ఆయన మృత దేహం పై పూలమాలవేసి ప్రగాడ సానుభూతి సంతా పాన్ని వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రెడ్యం సోదరులు మాట్లాడుతూ.. చాట్ల సుబ్బయ్య తండ్రి కీర్తిశేషులు చాట్ల ఓబయ్య మా తండ్రి మాజీ సర్పంచ్, జిల్లా సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ కీ.శే. రెడ్యం సుబ్బారెడ్డి తోనే ఉన్నారు. మా తండ్రి కీ.శే. సుబ్బారెడ్డి ఉన్నంత వరుకు దళిత వాడ లో కీ. శే. చాట్ల సుబ్బయ్య నిరాటం కంగా మా గ్రూప్ తమ పంచాయతీలో వార్డ్ మెంబెర్ గా ఉండేవారని అప్పటి నుండి జీవితాం తం వారి కుటుంబం మాతోనే ఉన్నారన్నారు. చాట్ల సుబ్బయ్య వంటి వ్యక్తి మరణించడం పట్ల రెడ్యం సోదరులు బాధ ను వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమం లో తెదేపా నేతలు రెడ్యం నాగేశ్వర్ రెడ్డి, దాసరి బాల యాదవ్, చాట్ల సుబ్బయ్య, అప్పనపల్లె జయరాజు, కొండూరుపాల కొం డయ్య,దుంపలగట్టు చిన్నయ్య, చాట్ల వెంకట సుబ్బయ్య, చాట్ల సాలయ్య, చాట్ల ఓబయ్య, చాట్ల చిన్న సుబ్బరాయుడు, చాట్ల పెద్ద సుబ్బరాయుడు, చాట్ల ప్రభాస్, చాట్ల అరుణ్, ఎర్రబల్లె నాగ సుబ్బయ్యతో పాటు కుటుంబం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



రైల్వే కోడూరు పట్టణంలో ప్రధాన రహదారిలో ఉన్న సిద్దేశ్వర థియేటర్ లో గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బయోగ్రఫీ యాత్ర 2 సినిమా రిలీజ్ సందర్భంగా కార్యకర్తలకు అభిమానులకు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి చేతులు మీదుగా సినిమా టికెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పాలెం కోట రత్నమ్మ , మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుంటి మడుగు సుధాకర్ రాజు కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు , బుడుగుంట పల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ సర్పంచ్ గోపి, సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు సూరి ప్రసాద్ రెడ్డి, గిరిజన నాయకులు పాలెం కోట చంద్రయ్య ,మత్తయ్య, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయ ప్రమాదంపై సమగ్ర విచారణ జరగాలి

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కమిటీ డిమాండ్





**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం బేస్తవారం ఉదయం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి కేశం ప్రసాద్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశానికి సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూచిట్వేలి మండలంలో రిజిస్ట్రేషన్ ఆఫీసు 1956 సంవ త్సరంలో ప్రారంభమైనది 9.12.2006 సంవత్స రంలో గుంటి వెంకటేశ్వర ప్రసాద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ బిల్డింగ్ కట్టి ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ కార్యాలయానికి రైల్వే కోడూరు. పెనగలూరు. చిట్వేలి .మండలాల నుండి ప్రజలు రిజిస్ట్రేషన్ కొరకు వస్తుంటారు ఈ కార్యాలయం కరెంటు షర్టు సర్క్యూట్ కారణంగా 7.2.2024 తేదీన సాయంకాలం 6 గంటల సమయంలో కాలిపోతూ ఉంటే అక్కడే ఉన్నటు వంటి అధికారులు నీమ్మకు నేరెత్తినట్లు వ్యవహ రించి చూసి చూడనట్లు ఉండడం అనేది గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముల్లాడి పోవడమే అన్నట్లు వ్యవహరించారని అన్నారు. అక్కడ ఉన్న అధికారులు మీద ఎన్నో అను మానాలకు దారి తీస్తున్నాయని అన్నారు. అక్కడే ఉన్న అధికారులు మూడు మండలాల్లో ఉన్న రియల్ ఎస్టేట్ చేస్తున్నటువంటి ఖద్దర్ బాబులకు అనుకూలంగా మారి వాళ్ళు ఇచ్చిన ముడుపులుతో కార్యాలయ లో అక్రమాలు జరుగు తున్నాయి అన్నది వాస్తవమనిఈ కార్యాలయంలో చిన్న పనికి కూడా లంచం తీసుకోవడం లో ఆరి తీరారని ఉమ్మడి జిల్లాల్లో అతిపెద్ద పేరుపొందు నటువంటి ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్నటు వంటి అవినీతిని పత్రికల్లో ఎన్నోసార్లు వచ్చినా కూడా ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోకుండా ఉండడం వలన ఇలాంటి సమస్యలు జరుగుతు న్నాయనిరైతులు భూ సమస్యల గురించి ఈసీ కోసము ఈ ఆఫీస్ కి వస్తే ఏ ఒక్కరికి కూడా అడ ిగిన డేటా ప్రకారం ఈసీలు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు అంటే ఈ రిజిస్ట్రేషన్ కార్యాల యంలో ఎంత అవినీతి జరుగుతుందో అని అన్నారు.మనరాష్ట్రంలోఅన్నిశాఖలకన్నా రిజిస్ట్రేషన్ శాఖలు ద్వారా పెద్ద అవినీతి జరుగుతున్నదని అన్నారుఇప్పటికైనాపైఅధికారులు చిట్వేలి మండల రిజిస్ట్రేషన్ కార్యాల యంలో ఉన్నటువంటి అవినీతి ఆఫీసర్ల పైన వెంటనే సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడి నటువంటి అధికారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు. డిహెచ్‌పిఎస్ మండల కార్యదర్శి సిద్ధారప రవి. మండలఅధ్యక్షులు కటారి శంకరయ్య పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
శుక్రవారం
9 ఫిబ్రవరి 2024

## అభివృద్ధి పథంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ

### మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్పంచ్ యనమల సుధాకర్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా యనమల సుధాకర్ ఎన్నికై మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన మూడేళ్ల పాలనలో నా వంతు కృషి చేశానని సర్పంచ్ గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోరుమామిళ్ల మేజర్ పంచాయతీలో ప్రధాన సమస్యలైన త్రాగునీటి, డ్రైనేజ్, రోడ్లు, విద్యుత్, సమస్యలతో పాటు మరెన్నో ప్రజా సమస్యలు ముఖ్యంగా కార్మికుల సమస్యలు పరిష్కరించానన్నారు. ఫిబ్రవరి 9 నాటికి నేను సర్పంచ్ గా ఎన్నికైన అప్పటినుండి మూడు సంవత్సరాలు పూర్తవుతుందని నాటి నుండి నేటి వరకు పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు వెంటనే మోటార్లను రిపేరు చేయించడం కొత్త మోటార్లను వేయించడం జరిగిం దన్నారు. ఏ వార్డులో తాగునీటి సమస్య లేకుండా చూడడం జరిగిందన్నారు. ప్రతి వీధిలో డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజల సమస్యలను తీర్చానన్నారు. నేను సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టకు ముందు పోరుమామిళ్ల పంచాయతీ విద్యుత్ బకాయిలు 40 లక్షల పైగా ఉండగా నేను బాధ్యతలు చేపట్టిన అనంతరం చాలావరకు ఆ అప్పులను కూడా కట్టామన్నారు. ఎక్కడ విద్యుత్ సమస్య రానివ్వలేదన్నారు. అవసరమైన చోట సిసి రోడ్లు వేయించామన్నారు. పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైన నా సొంత డబ్బులు ఇచ్చి వారి సమస్యల్ని పరిష్కరించా మన్నారు. కరోనా సమయంలో అన్ని వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం ఫాగింగ్ చేయించడంలో ఎటువంటి సమస్య రానివ్వకుండా చూశానన్నారు. లాక్ డౌన్ టైంలో నా సొంత డబ్బులతో ప్రజలకు నిత్యవసర సరుకులు కూరగాయలు అందించా మన్నారు. వేసవిలో చలివేంద్రాలు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చామన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు రూ 8000 వేతనం వుండగావారికి రూ10000 వేతనాలు పెంచా మన్నారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో నా వంతు కృషి ప్రజలకు ఎంతో చేశానని పేర్కొన్నారు. 2024లో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపడుతుందనివచ్చే రెండు సంవత్సరాలలో ప్రజలకు మరింత సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ మూడు సంవత్సరాలు నాకు సహకారం అందించిన అధికారులకి కార్మికులకి పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

**బద్వేల్ మేజర్ న్యూస్ :**బద్వేల్ పట్టణంలోని 35 రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా ఆటో డ్రైవర్లలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎం.వి.ఐ శేఖర్ రావు మాట్లాడుతూ పలు సూచనలు ఇస్తూ రోడ్డు నిబంధనలను తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు, ఇటీవల రోడ్డు ప్రమాదాలు అత్యధికమయ్య అని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు అతివేగం పనికి రాదని, సూచిక బోర్డులను గమనించకుండా మద్యం తాగివాహనాలునడపరాదన్నారు,వాహనం నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు35వజాతీయరహదారిమహోత్సవయువశక్తి ద్వారా సామాజిక మార్పుఏర్పడుతుందని తెలిపారు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని అన్నారు బండికి సంబంధించిన ప్రతి ఒక్కటి కూడా కలిగి ఉండాలని తెలిపారు

## బాడుగ ఇంట్లో ఉన్నవారికి ఇంటి స్థలాలు ఇవ్వాలి...సిపిఎం

### భూ కబ్జాదారు నుండి భూములు తీసుకొని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి – సిపిఎం పట్టణ కార్యదర్శి కే శీను డిమాండ్



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డుల్లో బాడుగ ఇండ్లలో ఉన్నటువంటి వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కే శీను డిమాండ్ చేశారు గురువారం స్థానిక సుందరయ్య భవనము నందు వివిధ వార్డుల్లో ఉన్నటు వంటి ప్రజలతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కే శీను మాట్లాడుతూ బద్వేల్ మున్సి పాలిటీ పరిధిలో ఉన్నటువంటి నిరుపేద కుటుం బాలు బాడుగ ఇండ్లలో ఉంటూ బాడుగకట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు భూకబ్జాదారుల చేతుల్లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం వారు స్వాధీనం చేసు కొని అర్జీ పెట్టినటువంటి ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇవ్వాలని అలాగే నివాసంఉన్న ప్రాం తాలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు బాడుగ ఇండ్లలో ఉంటూ పనులు లేక ఉపాధి లేక చాలీచాలి నటువంటి కూలిరేట్లతో బతుకుతున్నారని ఇంటి అద్దె కట్టడానికి కష్టంగా ఉందని వారు తెలిపారు ఈనెల 5వ తేదీన పూసలవాడ పరిధిలోని సచివాలయం విద్యానగర్ పరిధిలోని సచివాలయం నందు దాదాపు పేద ప్రజలు 500 అర్జీలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు కాబట్టి రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది వెరిఫికేషన్ చేసి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి పట్టా ఇవ్వాలని వారు కోరారు లేనిపక్షంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డుల్లో ఉన్న బాడుగ ఇంట్లో నివాసం ఉన్న ప్రతి వాళ్లు కలిసి వచ్చి ఆర్డిఓ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని వారు తెలిపారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ బద్వేల్ ఆర్డీవో స్పందించి ఇల్లు లేనటువంటి ప్రతి పేద వాళ్లకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని వాళ్లకు న్యాయం చేయాలని కబ్జాదారు చేతుల్లో ఉన్నటువంటి భూమిని ప్రభుత్వం వారు వెంటనే స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచాలని వారి డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ముడియం చిన్ని రాజగోపాల్ గంప సుబ్బరాయుడు అనంతమ్మ మోక్షమ్మ గౌతమి మస్తాన్ బి రామలక్ష్మమ్మ ఖైరున్ బి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ఎత్తుగడలో భాగమే అనిబిసెంట్ యూనివర్సిటీ ప్రస్తావన

### – టిడిపి నాయకులు ఆర్.జే.వెంకటేష్ ఎద్దేవా




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అనిబిసెంట్ యూనివర్సిటీ విషయంలో అబద్ధాలు మానుకోవాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ హితవు పలికారు.బిటి కళాశాల యూనివర్శిటీ హోదా జీవో ఎక్కడని అధికార పార్టీ నేతలను సూటిగా ప్రశ్నించారు.గురువారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర కేబినెట్ మీటింగులో బి.టి. కాలేజీ యూనివర్సిటీ చేశారని ప్రగల్భాలు పలకుతూ మదనపల్లె వైసిపి నాయకులు పాలాభిషేకం చేయడం ఎంత వరకు సమంజసమో వారికే ఎరుక అని ఆరోపిం చారు.రాష్ట్రంలో మూడు కాలేజీ లకి మాత్రమే యూనివర్సిటీ హోదా ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల పబ్బం గడుపు కోవడం కోసం మాయ మాటలు చెబుతూ బిటి కళాశాల యూనివర్శిటీపై మభ్యపెట్టాలని చుస్తున్నారని ఎద్దేవా చేశారు.వంద ఏళ్లకు పైబడిన చరిత్ర కలిగిన బీటి కళాశాలలో ఎందరో ప్రముఖులు చదువుకొని ఉన్నత పదవులను అలంకరించడం జరిగిందని పేర్కొన్నారు.అయితే బీటి కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెబుతున్న విషయంలోను కేవలం 11.20 ఎకరాలు భూమిని మాత్రమే తీసుకొని మిగిలిన భూమిని విస్మరించడం జరిగిందన్నారు. మదనపల్లిలో జరిగిన అధికార పార్టీ బహిరంగ సమావేశంలో ఎంపీ చెప్పిన మాటల్లో నిజం ఉంటే నిజాయితీగా జిఓకాపీనివిడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల అరుణ్ తేజ, ప్రణయ్ రాయల్,చిన్న రెడ్డెప్ప, శ్రీనివాసులు, గండికోట గణేష్,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన పంజం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం ఓబనపల్లి గ్రామపంచాయతీ కొత్తపల్లె బీసీ కాలనీకి చెందిన వెంకటసుబ్బమ్మ అకస్మికంగా మరణం చెందారు.ఆ విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి, ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన, అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, వైసీపీ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రలో పాల్గొన్న నంద్యాల కొండారెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ వంగలినారాయణరెడ్డి ఆధ్వర్యంలోచేపట్టిన తిరుమల పాదయాత్రకు ప్రొద్దుటూరు నుంచి 400 మంది భక్తులుపాదయాత్రగా బయలుదేరివెళ్లారు. ఈ పాదయాత్రగురువారం ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం వద్దకుచేరు కోవడంతో టిడిపి నేత యువ నాయకుడు నంద్యాల కొండారెడ్డిమాజీ ఎమ్మెల్సీబచ్చల పుల్లయ్య పాదయాత్ర బృందంలో కలిసివారితోపాటు పాదయాత్రలో పాల్గొన్నారు.



## నేడు జాతీయ నులిపురుగుల దినోత్సవం



**కమలాపురం మేజర్‌న్యూస్ :** జాతీయ నూలు పురుగుల దినోత్సవం సంద ర్భంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్ర లను వేయాలని పెద్దచెప్పలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి జావలి ప్రసూన అన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామం లో ప్రాదమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 24 అంగన్వాడి కేంద్రాలు, 25 పాఠశాలలకు గాను, 2159 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయుచున్నామని అన్నారు, ప్రతి తల్లి తండ్రిలు పిల్లలకు తప్పని సరిగా మింగేటట్లు చూడాలని తెలిపారు.

## సిద్దవటంలో రేపు జగనన్న ఆరోగ్య సురక్ష

### ఎంపిడిఓ ఉమామహేశ్వరరావు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం సచివా లయం ప్రాంగణంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఓ ఉమామహేశ్వరరావు తెలిపారు. సిద్దవటం సచివాలయంపరిధిలోశుక్రవారందీర్ఘకాలిక వ్యాధులైనబీపీ,షుగర్,ఆస్తమావంటి వ్యాధిగ్రస్తులు ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# యాత్ర 2 సినిమాను వీక్షించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిగారి పాద యాత్ర ఆధారంగా రూపొందిన చిత్రం సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కిన చిత్రం స్పెషల్ ప్రదర్శన పోరుమామిళ్ల పట్టణంలోని దేశాయిథియేటర్లో గురువారం ఉదయం జరిగింది. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మరియు నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక ప్రదర్శనలో చిత్రాన్ని వీక్షించారు. ముందుగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి థియేటర్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైఎస్సార్ తనయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాతక్మంగా చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించడం అభినందనీయమన్నారు. రాజశేఖరరెడ్డి పాద యాత్ర నేపథ్యంలో వచ్చిన యాత్ర-1కు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. మహానేత మనందరికీ దూరమయ్యాక రాష్ట్రంలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలను యాత్ర-2లో అద్భుతంగా తెరకెక్కించారని చిత్ర బృందాన్ని ప్రశంసించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే అసలైన రాజకీయమని సీఎం జగన్ మోహన్ రెడ్డి ముందుకెళ్లారని అదే ఈ సినిమాలో చూపించడం జరిగిందన్నారు. చిత్రం ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులు, అభిమానులు థియేటర్ వద్ద బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ రెడ్డి , ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి , మండల కన్వీనర్ మరియు వైస్ ఎంపీపీ సి.భాషా , రంగసముద్రం సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి , పోరుమామిళ్ల ఉపసర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్, జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి , వైస్ ఎంపీపీ రాజశేఖర్ , అల్లా , నరసింహులు , యూత్ అధ్యక్షులు చిత్త గిరి ప్రణీత్ రెడ్డి , విద్యార్థి విభాగం మరియు డీసీ యువసేన అధ్యక్షులు చాపాటి సాయి నారాయణ రెడ్డి గా, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# చెన్నుపల్లెలో అభివృద్ధి ఎక్కడ జగనన్నా: టిడిపి నేతల ఆగ్రహం



**కలసపాడు మేజర్‌న్యూస్:** బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు మండలం లోని చెన్నుపల్లి గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్ల పైన మురికి నీరు నిల్వలు ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తుండగా కనీసం ఒక్కరైనా పట్టిం చుకున్న దాఖలాలు లేవని ఇదేనా గ్రామీణ అభివృద్ధి గ్రామాల్లో రోడ్ల పైన మురికినీరు, దోమల బారిన బడి చిన్న పిల్లలు వృద్ధులు అనేక అవస్థలు పడు తున్న అధికార వైసిపి పార్టీ రాజకీయ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి నిలపకుండా మండల కేంద్రం నుంచి సుమారు 16 కిలోమీటర్లు పైగా దూరంలో ఉన్న పల్లెలు చెన్నుపల్లె గోపవరం పల్లె గ్రామాలలో ప్రజలు పడుతున్న అవస్థలు ప్రజాప్రతినిధులకు కనిపించవా అంటూ తెలుగుదేశం అభ్యర్థి బొజ్జ రోషన్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నించారు గత నాలుగున్నర సంవత్సరాలుచిన్న పల్లె గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికార పార్టీ వైసిపి నాయకుల వైఖరిపై టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వెంకట రామిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, చెన్నుపల్లి నాయకులు రోశయ్య ,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చెన్నుపల్లి పంచాయితీ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికతో ప్రత్యేక కృషి చేస్తామని రోశన్న హామీ ఇచ్చారు.



బద్వేల్ మేజర్ న్యూస్ :బద్వేల్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జాతీయ పార్టీ కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎండి విజయ జ్యోతి ఎంపికైన సందర్భంగా ఆమె మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి నన్ను సాదరంగా ఆహ్వానించినందుకు ఏఐసీ పార్టీ పెద్దలకు పిసిసి మీడియా చైర్మన్ ఎన్ తులసి రెడ్డి పిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి జకరయ్య కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్సీ సత్తార్ కృతజ్ఞతలు తెలిపారు భారతదేశంలో స్వాతంత్ర ఉద్యమం నుంచి జాతీయ పార్టీగా కాంగ్రెస్ ఉందని కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది మహా నాయకులను తయారు చేసిందని ప్రజలకు మంచి పరిపాలన అందించిందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అచ్యుత రాజు,చిన్నపురెడ్డి, మహబూబాషా షరీఫ్, బండి జకరయ్య, తదితరులు పాల్గొన్నారు

# రాజంపేట బీసీ బాలికల వసతి గృహంలో విద్యుత్ ఇన్వర్టర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన రాజంపేట నియోజకవర్గం జనసేన నాయకుడు అతికారి కృష్ణ




**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్** : సరిగా విద్యుత్ సరఫరా లేక విద్యుత్ కోతల వలన తమ చదువుకు ఇబ్బంది కలుగుతుందని రాజంపేట పట్టణం లో అమ్మాయిల బీసీ హాస్టల్ లో తమ సమస్యని రాజంపేట నాయకులు బాలసాయికృష్ణ గారికి తెలపడంతో, ఆయన రాజంపేట నియోజకవర్గం జనసేన నాయకుడు అతికారి కృష్ణ దృష్టికి తీసుకెళ్లగా బీసీ బాలికల వసతి గృహంలో ఇరవై ఐదు వేల రూపాయలతో ఇన్వర్టర్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారుజగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్నటువంటి ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటం తప్ప బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు పేద విద్యా ర్థులకు చేసింది శూన్యమని దానికి ఉదాహరణ ఈ హాస్టల్లోని వసతులని, రాబోయే జనసేన- తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వంలో విద్యార్థుల హాస్టల్ లో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసి విద్యార్థుల అభివృద్ధి కోసం తోడ్పడుతా మని జనసేన నాయకుడు లిఅతికారి కృష్ణలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, నంద్యాల హరి, బండ్ల నాగరాజు, అబ్బిగారి గోపాల్, ముత్యాల చలపతి, పూల మురళి , వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాజ శరత్ పాల్గొన్నారు.



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం లోని ఎస్ వెంకటాపురం గ్రామానికి చెందిన నడిపి ఓబులేసు అనే వ్యక్తి గురువారం అక్రమంగా మద్యం అమ్ముతూ పట్టుబడిన అతని పై కేసు నమోదు చేసి అతని వద్ద ఉన్న 40 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నామని అట్లూరు ఎస్సై కేసిరాజు తెలిపారు